## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 సంచిక:329 బుధవారం జూలై 01, 2026 ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి పేజీలు:08 వెల.రూ. 2.00


## దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

- మనం అభివృద్ధి చెందడమే కాదు..
- వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి
- గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. పేజి 2లో ▶

## 'మోదీ నిద్రలేచే ఉంటారులే..'

### ఉదయం 6 గంటలకు ఫోన్ చేయాలనుకున్న ట్రంప్

- ట్రంప్ మోదీకి ఉదయం 6 గంటలకు ఫోన్ చేయాలనుకున్నారు.
- "మోదీ అప్పటికే నిద్రలేచే ఉంటారు" అని ట్రంప్ వ్యాఖ్య.
- మోదీ-ట్రంప్ స్నేహాన్ని గుర్తుచేసిన యూఎస్ రాయబారి.
- భారత్-అమెరికా ట్రేడ్ డీల్ తుది దశలో ఉందని వెల్లడి.
- ట్రంప్ భారత్ పర్యటన త్వరలోనే ఉండే అవకాశం.




భారత్–అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ఇరు దేశాధినేతల స్నేహం మూలస్తంభం అని యూఎస్ రాయబారి సెర్గియో గోర్ అన్నారు. వాషింగ్టన్ వేదికగా ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సు లో పాల్గొన్న ఆయన.. మోదీ–ట్రంప్ బంధాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఓ సంఘటనను గుర్తుచేసుకున్న ఆయన.. ప్రధాని మోదీకి ఓసారి ట్రంప్ ఉదయం ఆరు గంటలకే ఫోన్ చేయాలనుకున్నట్లు తెలిపారు. "రెండు నెలల కిందట మియామిలో యూఎఫ్‌సీ ఈవెంట్ జరిగింది. ఆ సమయంలో నేను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉన్నాను. వేదిక పక్కన మేం మాట్లాడుకుంటూ ఉండగా.. 'మోదీ కి కాల్ చేద్దాం' అని ట్రంప్ అన్నారు. 'ఇప్పుడు భారత్‌లో సమయం ఉదయం 6 గంటలు' అని నేను చెప్పా. దానికి అధ్యక్షుడు బదులిస్తూ.. 'ఏం ఫర్వాలేదు. ఆయన (మోదీ) నిద్రలేచే ఉంటారు. ఎక్కువ సేపు పడుకోరు. ఆయనకు నేనంటే ఇష్టం' అని అన్నారు. ఆ తర్వాత ట్రంప్ వేరే బాధ్యతల్లో ఉండటంతో మోదీతో కాల్‌ను మరుసటి రోజుకు షెడ్యూల్ చేశారు. అయితే, ఈ సంఘటన వారిద్దరి మధ్య మైత్రిని చాటిచెబుతుంది. ఎవరితోనైనా స్నేహం చేస్తే.. ప్రతిదాన్నీ షెడ్యూల్ చేసుకోవాల్సిన అవసరం లేదని ట్రంప్‌ను చూశాక నాకనిపించింది. మోదీ ఆయనకు గొప్ప స్నేహితుడు" అని సెర్గియో గోర్ వెల్లడించారు. పేజి 2లో ▶

## అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా చొరబాట్లంటూ ప్రచారం..

### స్పందించిన భారత సైన్యం

చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ అరుణాచల్ ప్రదేశ్‌లో చొరబాట్లకు పాల్పడిందని, అక్కడ సైనిక శిబిరాలను ఏర్పాటు చేసిందని కొన్ని కథనాలు ప్రచారం అవుతున్నాయి. వాటిని భారత సైన్యం తోసిపుచ్చింది . ఆ కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేసింది. "అదంతా ఎలాంటి ఆధారం లేకుండా జరుగుతోన్న అసత్య ప్రచారం" అని వెల్లడించింది.మీడియా కథనాల ప్రకారం.. అరుణాచల్ ప్రదేశ్ లోని తక్సింగ్ ప్రాంతంలోని నాహ్ ట్రైబల్ గ్రూప్‌నకు చెందిన నాహ్ వెల్ఫేర్ సొసైటీ .. ప్రభుత్వ అధికారులకు గతంలో ఒక వినతి పత్రాన్ని సమర్పించింది. భారత్–చైనా సరిహద్దు సమీపంలో పీఎల్‌ఏ శిబిరాలను ఏర్పాటు చేసిందని అందులో ఆరోపించింది. పేజి 2లో ▶





2లో

## సమాచార శాఖ అధికారులకు వీడ్కోలు

- పీ సుదర్శన్ రావు సోమశేఖర్ పదవీ విరమణ
- సంచాలకుల కార్యాలయంలో ఘన సన్మానం
- సుదీర్ఘ సేవలను కొనియాడిన సహచరులు
- విజయవంతంగా 34 ఏళ్ల ప్రభుత్వ సేవలు
- అధికారుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు

## యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఏర్పాటు



2లో

# పదవి ఎవ్వరికీ శాశ్వతం కాదు






- ఎన్టీఆర్, ఇందిర లాంటి వారే ఓడారు
- పదవి శాశ్వతం అని నేను కూడా భావించడం లేదు
- ఇచ్చిన హామీ మేరకు మంచి పనులు చేయడమే నా లక్ష్యం
- రాష్ట్రాన్ని అప్పుల బారి నుంచి గాడిన పెడుతున్నాం
- రైతులను రుణమాఫీ, రైతు భరోసాతో ఆదుకుంటున్నాం
- బకాసురుడు కెసిఆర్ చేసిన అప్పులు తీర్చలేక చస్తున్నాం
- కెసిఆర్ హాయంలో జీతాలు కూడా సక్కగ ఇవ్వలేదు
- కన్నకూతరు ఫోన్లు క ఊడా ట్యాప్ చేసిన ఘనుడు
- మళ్ళీ వస్తే ఫోన్ ట్యాపింగ్ తప్ప మరేమీ ఉండదు
- రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే ఛాన్స్ లేదు
- శిల్పకళావేదిక సభలో సిఎం రేవంత్ విమర్శలు

వివరాలు 2 లో..

## రైతుల సమస్యలు తెలిసిన వారం

- అందుకే వారికి అండగా నిలుస్తున్నాం
- కట్టుకథలు చెబుతున్న వారిని నమ్మకండి
- రైతులకు డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క పిలుపు



తమ ప్రభుత్వానికి రైతుల కష్టాలు, వారి పంట కొనుగోలు సమస్యలు పూర్తిగా తెలుసని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకే రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేశామని, అన్నదాతలకు పూర్తి భరోసా కల్పించేందుకే ఈ నిధులను విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా ఇచ్చి తీరుతామని, తాము అబద్దాలు చెప్పి పొద్దు గడుపుకునే రకం కాదని హితవు పలికారు. శిల్పకళావేదికలో అట్టహాసంగా నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,

పేజి 2లో ▶

## ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ




- హైదరాబాద్ నుంచే ప్రపంచ విమానయాన భవిష్యత్‌కు దిశానిర్దేశం
- గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానం
- వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల పనులు త్వరలో ప్రారంభం...
- కొత్తగూడెం విమానాశ్రయానికి త్వరలో గ్రీన్ సిగ్నల్
- అత్యాధునిక యుద్ధ విమానాల్లో 'మేడ్ ఇన్ తెలంగాణ'
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో

## అంటార్కిటాలో పేలిన అగ్నిపర్వతం

### బంగారం ధూళిని వెదజల్లిన లావా



2లో

## ముఖ్యమంత్రి ఫడ్నవీస్ తో పవన్ కళ్యాణ్ భేటీ

- తూర్పు కనుమల్లో పులుల సంరక్షణపై చర్చ
- ఆంధ్రప్రదేశ్ కు రెండు ఆడ పులులు
- మహారాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు
- జన్యు వైవిధ్యం పెంచేందుకు చర్యలు
- కేంద్ర ప్రభుత్వ సహకారానికి ధన్యవాదాలు



2లో

# సంపాదకీయం

## సమైక్యతా మార్గంలోనే వికసిత భారత్

'భారతదేశం అంతటి గొప్ప దేశం మరొకటి ఉండదు. విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు, యాసలు, ఆచారాలతో ఎంతో విభిన్నమైన మనుషులను ఏకతాటిపైకి తెచ్చింది మన దేశం. భిన్నత్వంలో ఏకత్వం అనే గొప్ప భావనకు మించింది ఏముంటుంది?' -- ఇవి జూన్ 15న ఢిల్లీలో 'జాతీయ సమైక్యత కోసం... సేన ప్రస్థానం' సమావేశం నిర్వహించిన జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌గారు చేసిన వ్యాఖ్యలు. "నేను ప్రతీసారీ ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం అని ఎందుకు అంటానంటే మన మొదటి ప్రాధాన్యం దేశం అవ్వాలి. తర్వాతే ప్రాంతం. అయితే కొన్ని దశాబ్దాలుగా ఈ స్ఫూర్తి మెల్లగా తగ్గుతోంది. ఇది చాలా ప్రమాదకరం" అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మతతత్వం, ప్రాంతీయతత్వం, కులతత్వం, భాషా దురభిమానం పెరిగిపోతున్న నేటి రోజుల్లో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల వెనుక ఆవేదనను అర్థం చేసుకోవచ్చు.

నిజానికి ఇన్ని విభిన్న కులాలు, మతాలు, సంస్కృతులు, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు ఉన్న దేశం ప్రపంచంలో మరొకటి లేదు. ఇన్ని వైవిధ్యాలు ఉన్నా కూడా ఒక దేశంగా మనం ఉన్నామంటే కారణం మనలోని భిన్నత్వంలోని ఏకత్వ ?స్ఫూర్తే! భారతదేశం అంటే కేవలం భూభాగం కాదు, అది 140 కోట్ల ప్రజల గుండె చప్పుడు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుంచి నాగాలాండ్ వరకు– భిన్నత్వమే మన బలం. స్వాతంత్ర్యం వచ్చే నాటికి భారత్‌లో 565 సంస్థానాలు ఉండేవి.

## అంటార్కిటాలో పేలిన అగ్నిపర్వతం

మొదటిపేజీ తరువాయి

సాధారణంగా అగ్నిపర్వతాలు లావా, బూడిద, విషవాయువులను వెదజల్లడం సాధారణమే. కానీ అంటార్కిటికాలోని మౌంట్ ఎరెబస్ అగ్నిపర్వతం మాత్రం బంగారాన్ని కూడా గాల్లోకి వెదజల్లుతోంది. మన భూమండలానికి పూర్తిగా దక్షిణ ప్రాంతంలో ఉన్న ఈ అగ్నిపర్వతం ప్రతిరోజూ సుమారు 80 గ్రాముల బంగారు ధూళిని వాతావరణంలోకి విడుదల చేస్తోందని శాస్త్రవేత్తలు ఎప్పుడో గుర్తించారు. దీని విలువ రోజుకు సుమారు 6,000 డాలర్లు (దాదాపు 5.67 లక్షలు). అంటే ఏడాదికి దాదాపు 22 లక్షల డాలర్లు (రూ.18.9 కోట్లకు పైగా) ఉంటుందని అంచనా. మౌంట్ ఎరెబస్ నుంచి వెలువడే బంగారం ఆవిరి రూపంలో ఉంటుంది. అగ్నిపర్వతం నుంచి సుమారు 1,000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో బయటకు వచ్చే ఈ వేడి ఆవిరి అంటార్కిటికాలోని తీవ్రమైన చలిని తాకగానే చల్లబడి సూక్ష్మ బంగారు కణాలుగా మారిపోతుంది. ఈ కణాల పరిమాణం అత్యంత చిన్నదిగా ఉంటుంది. దీంతో అవి గాలిలో తేలుతూ దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నాయి. ఇవి చాలా సూక్ష్మ కణాలు కావడంతో వాటిని సేకరించడం లేదా వాణిజ్యపరంగా వినియోగించడం సాధ్యం కాదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు భౌగోళిక దక్షిణ ధ్రువానికి సుమారు 1,350 కిలోమీటర్ల దూరంలో, రాస్ ద్వీపంలో ఉన్న ఈ ఎరెబస్ పర్వతం నుంచి బంగారు కణాలు పైకి వస్తున్నట్టు 1991లోనే శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే బంగారం చాలా సూక్ష్మ ధూళి రూపంలో ఉండటం, అంటార్కిటికాలోని తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగా దానిని సేకరించడం వీలు కాదు. అంతేకాదు, ఎరెబస్ పర్వతం అంత సూక్ష్మ బంగారు స్ఫటికాలను ఎలా సృష్టించి, విడుదల చేస్తుందో కూడా శాస్త్రవేత్తలకు ఇప్పటికీ తెలియదు.

## రైతుల సమస్యలు తెలిసిన వారం

మొదటిపేజీ తరువాయి

పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ అబద్దాలు చెబుతూ పబ్బం గడుపుకునే నేతల మాటలు నమ్మవద్దన్నారు. కేటీఆర్, హరీష్ రావుల తీరుపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంపై పడి వీరిద్దరూ కట్టుకథలు అల్లుతూ తిరుగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, ఇప్పుడు కాంగ్రెస్ పెట్టేది ఆశీర్వాద సభ కాదు క్షమాపణ సభ అనడం చూస్తుంటే.. అసలు ఆయన పదేళ్లు మంత్రిగా ఎలా పనిచేశాడో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రాన్ని దారుణంగా దోపిడీ చేసి, ఇప్పుడు ఏమీ తెలియనట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పులు చేసి రైతులకు ఏం చేసిందో తాము లెక్కలు తీశామని, వారు పదేళ్ల పాలనలో కేవలం 2 లక్షల 88 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి దాన్ని పెద్ద గొప్పగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిన్నర కాలంలోనే ఏకంగా 1 లక్ష 56 వేల కోట్లు ఖర్చు చేశామని, అయితే తాము చేసిన పనులను సరిగ్గా చెప్పుకోలేకపోతున్నామని భట్టి విక్రమార్క అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తాము ఇప్పుడు అసలు, వడ్డీలు కడుతున్నామని

మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పుల కోసం ప్రస్తుతం తమ ప్రభుత్వం 2 లక్షల 8 వేల కోట్ల రూపాయలను కేవలం అప్పులు కట్టడానికే ఉపయోగిస్తోందని వెల్లడించారు. ఒకవేళ కేసీఆర్ ఆనాడు అప్పులు చేయకుండా ఉండి ఉంటే, ఈ 2 లక్షల 8 వేల కోట్లను నేరుగా రైతుల కోసమే ఖర్చు చేసేవాళ్లం కదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు నోటికి వచ్చినట్లు తిడుతున్నా భరిస్తూ, వారు తెచ్చిన అప్పులు కడుతూనే రైతులకు తాము డబుల్ సాయం అందిస్తున్నామని భట్టి పేర్కొన్నారు. రైతులు పండించిన పంట వారి కుటుంబాలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్తూ.. నిత్యం తప్పుడు ప్రచారాలు చేసే ఇలాంటి నాయకుల పట్ల రైతాంగం జాగ్రత్తగా ఉండాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

## యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఏర్పాటైంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌గా ఎంఎస్ఎన్ గ్రూప్ ఛైర్మన్ మన్నె సత్యనారాయణరెడ్డిని నియమించింది. సభ్యులుగా ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, కొణిదెల సురేఖ, సి. విజయ రాజం, తూళ్ల విజయేందర్, పి.ఈశ్వరమ్మ యాదవ్, గుండు మల్లయ్య, స్వాతి కంఠమనేని, ఎం. రాఘవేంద్రరావు, డి.లక్ష్మీనారాయణ నాయక్ ఉన్నారు.ట్రస్ట్ బోర్డులో ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి, దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, వైటీడీఏ వైస్ ఛైర్మన్, ఆలయ ఈవో, ప్రధాన అర్చకుడు ఉంటారని ప్రభుత్వం పేర్కొంది.

## సమాచార శాఖ అధికారులకు వీడ్కోలు

మొదటిపేజీ తరువాయి

**విజయవాడ, జూన్ 30 :**



సమాచార పౌర సంబంధాల శాఖలో 34 ఏళ్లపాటు సుదీర్ఘ సేవలు అందించి పదవీ విరమణ చేసిన అకౌంట్స్ ఆఫీసర్ పీ సుదర్శన్ రావు, రిసెప్షనిస్ట్ కే సోమశేఖర్ లకు ఘన సన్మానం నిర్వహించారు. స్థానిక పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణంలో ఉన్న డాక్టర్ నందమూరి తారకరామారావు పరిపాలనా భవనం రెండవ అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుల కార్యాలయంలో మంగళవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. మూడు దశాబ్దాలకు పైగా నిబద్ధతతో, అంకితభావంతో విశిష్ట సేవలందించిన ఈ ఇద్దరు అధికారులు ఉద్యోగ విరమణ చేశారు.

**అధికారుల సేవలు ప్రశంసనీయం**

గణాంక విభాగంలో అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించిన పీ సుదర్శన్ రావు, రాష్ట్ర సమాచార కేంద్రంలో రిసెప్షనిస్ట్ గా సేవలందించిన కే సోమశేఖర్ ఉద్యోగ విరమణ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు ఉన్నతాధికారులు, వీరు తమ సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ, నిబద్ధత, బాధ్యతాయుత సేవాభావంతో శాఖకు విశేష సేవలందించారని కొనియాడారు. ప్రభుత్వ సమాచారాన్ని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో వారు నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు.

**హృదయపూర్వక శుభాకాంక్షలు**

వారి అనుభవం, సేవలు శాఖకు చిరస్థాయిగా మార్గదర్శకంగా నిలుస్తాయని అధికారులు అన్నారు. ఈ సందర్భంగా వారి అనుభవాలను, మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో, కుటుంబ సభ్యుల మధ్య సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులను శాఖ తరపున శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు ఐ సూర్యచంద్ర రావు, షేక్ మహబూబ్ భాషా, పి తిమ్మప్ప, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఓ మధుసూధన, డిప్యూటీ డైరెక్టర్లు పి వెంకట్రాజు గౌడ్, డి రమేష్, కే నారాయణ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, పి రాజశేఖర్, ఎస్వీ మోహన్ రావు, డాక్టర్ కే తిరుపాలయ్య, జేఏవో నాగరాజు, రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ పీ కిరణ్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ వివిధ విభాగాల అధికారులు, ప్రాంతీయ అధికారులు, వారి కుటుంబ సభ్యులు, అకౌంట్స్ అధికారుల సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఫడ్నవీస్ తో పవన్ కళ్యాణ్ భేటీ

మొదటిపేజీ తరువాయి

**అమరావతి ప్రతినిధి, జూన్ 30:**

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముంబైలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి ఆంధ్రప్రదేశ్ కు రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై ఇరువురు నేతల మధ్య ఫలవంతమైన చర్చలు సాగాయి.

**పులుల సంఖ్య పునరుద్ధరణ**

ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని, వారు అందిస్తున్న సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.

**ఆరోగ్యకరమైన ఆవాస వ్యవస్థ**

తూర్పు కనుమల్లో ఆడ పులుల ప్రవేశంతో అంతరసంతానోత్పత్తి సమస్యలను అధిగమించడంతోపాటు, జన్యు వైవిధ్యం పెరిగి పులుల సంఖ్య దీర్ఘకాలిక స్థిరత్వానికి దోహదపడుతుందని పవన్ కళ్యాణ్ వివరించారు. తద్వారా తూర్పు కనుమలలో ఆరోగ్యకరమైన, స్వయం సమృద్ధి కలిగిన పులుల ఆవాస వ్యవస్థ ఏర్పడుతుందని పేర్కొన్నారు. జీవ వైవిధ్య పరిరక్షణకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వం**

ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో నిరంతరం మార్గదర్శకత్వం అందిస్తున్న కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వన్యప్రాణి సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ లక్ష్యాల సాధనలో మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఇతర భాగస్వామ్య సంస్థలతో కలిసి మరింత సమన్వయంతో ముందుకు వెళ్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

## ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమకు తెలంగాణ కొత్త కేంద్రంగా అవతరిస్తోందని, ఇకపై అత్యాధునిక విమానాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, రక్షణ వ్యవస్థల తయారీలో హైదరాబాద్ ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలవబోతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ఏరోమార్ట్ హైదరాబాద్–2026 అంతర్జాతీయ ఏరోస్పేస్ / డిఫెన్స్ బిజినెస్ కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ, 'ప్రపంచ ఏరోస్పేస్ రంగం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణేళి కొత్త చిరునామా' అని స్పష్టం చేశారు. భారత వైమానిక దళంలో ÷టైర్ పైలట్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను నడిపిన వ్యక్తిగా ఏరోస్పేస్ రంగంలో నాణ్యత, ఖచ్చితత్వం ఎంత కీలకమో తనకు ప్రత్యక్ష అనుభవం ఉందన్నారు.

'ఒక్క చిన్న విడిభాగం లోపం కూడా మిషన్ విజయాన్ని ప్రభావితం చేస్తుంది. అలాంటి అత్యున్నత ప్రమాణాలను తెలంగాణ పరిశ్రమలు నేడు విజయవంతంగా అందిస్తున్నాయి' అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడి హెలికాప్టర్‌కు అవసరమైన క్యాబిన్లు, అపాచీ యుద్ధ హెలికాప్టర్ల నిర్మాణ భాగాలు, ఎఫ్?16 యుద్ధ విమానాల రెక్కలు, ప్రపంచ ప్రఖ్యాత ఏరో ఇంజిన్ విడిభాగాలు, ఎంఆర్ఓ వ్యవస్థలు నేడు తెలంగాణలోనే తయారవుతున్నాయని మంత్రి తెలిపారు. 'మేడ్ ఇన్ తెలంగాణ' అనే ముద్ర ఇప్పుడు ప్రపంచ ఆకాశంలో గర్వంగా ఎగురుతోంది' అని పేర్కొన్నారు. స్పెయిన్, కెనడాలకు చెందిన అంతర్జాతీయ దిగ్గజాలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర పారిశ్రామిక విశ్వసనీయతకు నిదర్శనమన్నారు.

ఫ్రాన్స్, ఇటలీ సహా 25కిపైగా దేశాల కంపెనీలు ఏరోమార్ట్‌లో పాల్గొనడం తెలంగాణ అంతర్జాతీయ ప్రాధాన్యతను మరింత పెంచిందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే 1,500కు పైగా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సేవలందిస్తున్న ఎంఎస్ఎంఈలు పనిచేస్తున్నాయని, పరిశ్రమలకు అవసరమైన అత్యాధునిక పారిశ్రామిక పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, ప్లగ్–అండ్–ప్లే మౌలిక సదుపాయాలు రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత ఆకర్షణీయ పెట్టుబడి గమ్యస్థానంగా మార్చాయని చెప్పారు. డీఆర్‌డీఓ, రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, ప్రైవేట్ పరిశ్రమలు ఒకే నగరంలో ఉండటం హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యాన్ని కల్పించిందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మారుతున్న ఐటీఐలు ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యంతో కూడిన యువతను తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు.

## 'మోదీ నిద్రలేచే ఉంటారులే..'

మొదటిపేజీ తరువాయి

**లెటర్‌హెడ్‌లో పేరు మారితే పట్టించుకోవద్దు..**

కాగా.. ఈ సదస్సులో అమెరికా రాయబారి పలు అంశాల గురించి మాట్లాడారు. ఇటీవల అగ్రరాజ్యానికి చెందిన 'ఇండో–పసిఫిక్ కమాండ్' పేరులో 'ఇండో' పదాన్ని తొలగించిన సంగతి తెలిసిందే. దీనిపై సెర్గియో గోర్ స్పందిస్తూ.. "లెటర్‌హెడ్‌పై ఏం పేరు ఉందన్న విషయాన్ని పట్టించుకోవద్దు. అమెరికా వాస్తవంగా ఏం చేస్తుందో.. ఆ చర్యలనే గమనించాలి. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భారత్–అమెరికా ఇప్పటికీ పెద్ద సంఖ్యలో కలిసి సైనిక విన్యాసాలు చేస్తున్నాయి. రానున్న రెండు వారాల్లో భారత నేవీ బృందం అమెరికాలో పర్యటించనుంది. పేరు మారినంత మాత్రాన.. ద్వైపాక్షిక సంబంధాలు బలహీనపడ్డాయనుకుంటే పొరపాటే అవుతుంది. వాణిజ్యమైనా.. రక్షణ రంగమైనా.. భారత్–అమెరికా మధ్య బంధం బలంగా ఉంది" అని గోర్ వివరించారు.

**తుది దశకు ట్రేడ్ డీల్..**

ఇక, రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం గురించి అమెరికా రాయబారి ప్రస్తావిస్తూ.. "ట్రేడ్ డీల్‌పై తుది దశకు చేరుకున్నాం. చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. కేవలం ఒకటి లేదా 2 శాతం ఉత్పత్తులపై అంగీకారానికి రావాల్సి ఉంది. అతి త్వరలోనే ఈ ఒప్పందంపై ప్రకటన వస్తుంది" అని వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్ భారత పర్యటన గురించి సెర్గియో గోర్ మాట్లాడారు. భారత్‌లో పర్యటించేందుకు అమెరికా అధ్యక్షుడు ఎదురుచూస్తున్నారని, మధ్యంతర ఎన్నికలకు ముందే ఈ పర్యటన ఉండొచ్చని తెలిపారు.

## దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

మొదటిపేజీ తరువాయి

ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

## అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా చొరబాట్లంటూ ప్రచారం..

మొదటిపేజీ తరువాయి

గత 10– 15 సంవత్సరాలుగా చైనా సైనికులు తక్సింగ్ సరిహద్దు వెంట చొరబాట్లను క్రమంగా విస్తరిస్తున్నారని పేర్కొంది. వేట, పశువుల మేత, అటవీ ఉత్పత్తుల సేకరణ కోసం స్థానికులు ఉపయోగించే ప్రదేశాల్లో రోడ్లు, వంతెనలు, సైనిక శిబిరాలను నిర్మించారని ఆరోపించింది. ఆ ప్రాంతాల పేర్లను ప్రస్తావించింది. భారత సరిహద్దు ప్రాంతాల్లో చైనా కార్యకలాపాలు మరింత విస్తరించకుండా నిరోధించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ వినతి పత్రాన్నే మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆర్మీ స్పందన వచ్చింది.

ఇటీవల బీజింగ్‌లో భారత్–చైనా సరిహద్దు వ్యవహారాలకు సంబంధించిన సమావేశం జరిగింది. రెండు దేశాల మధ్య నిర్మాణాత్మక చర్చలు జరిగాయని విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మీడియా కథనాలు రావడం గమనార్హం.

## పదవి ఎవ్వరికీ శాశ్వతం కాదు

మొదటిపేజీ తరువాయి

పదవి ఎవరికీ శాశ్వతం కాదని, కేవలం ఇచ్చిన మాటే శాశ్వతంగా ఉంటుందని.. నాడు ఇందిరమ్మ, ఎన్టీఆర్ లాంటి మహానాయకులే ఓడిపోయారని సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. నాకు కూడా అంతేనని, పదవి శాశ్వతంగా ఉంటుందని నేను కూడా భావించడం లేదన్నారు. అయితే ఉన్నన్ని నాళ్లు మంచి పనులు చేసి, మంచివాడనిపించుకోవడమే ముఖ్యమని అన్నారు. నేను అబద్దాలు చెప్పను, చెప్పింది చేసి తీరుతా. ప్రజలకు నచ్చకపోయినా ఉన్నది ఉన్నట్లే చెప్తాను అని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలది, రైతులది, ఆడబిడ్డలది అని భరోసా ఇచ్చారు. కేసీఆర్ లాంటి తప్పుడు పనులు తాను ఎప్పటికీ చేయనని చెప్తూ.. ఆ పశుపతిని (కేసీఆర్‌ను) నీ ఫార్మ్‌హౌస్‌లోనే బంధించాను, ఇక బయటకు రానిచ్చే ప్రసక్తే లేదు' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. శిల్పకళావేదిక వేదికగా జరిగిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకుల తీరును ఎండగడుతూ పదునైన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు బకాసురుడిని తీసుకెళ్లి ఫార్మ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆయన అన్నీ మీకే చేశాడని, మళ్లీ అధికారంలోకి రావాలని అంటున్నాడు. అసలు మనకేం చేశాడు? మళ్లీ ఎందుకు వస్తాడు అని సీఎం ప్రశ్నించారు. గత పదేళ్లలో అగ్రికల్చర్, హార్టికల్చర్‌లను పూర్తిగా పక్కనపెట్టేసి, రాష్ట్రంలో 'డ్రింకింగ్ కల్చర్' తీసుకువచ్చారని మండిపడ్డారు. బకాసు9రుడు చేసిన అప్పులను మేము తీరుస్తున్నామని అన్నారు. మళ్లోసారి కేసీఆర్ వస్తే భార్యాభర్తల మాటలను వినడం తప్ప చేసేదేమీ లేదన్నారు. కన్న బిడ్డ కవిత, అల్లుడు మాట్లాడుకున్న మాటలు విన్నారని ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ఘాటు విమర్శలు చేశారు.

30 నెలల్లో రైతు సంక్షేమం కోసం అనేక పనులు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 19 మంది ముఖ్యమంత్రులు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లు అప్పు చేశారని, 2014 నాడు రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లే అప్పు ఉందని సీఎం గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8 లక్షల 11 వేల కోట్ల అప్పు అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం కల్వకుంట్ల కుటుంబం ఏడు లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని సీఎం చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన టైంలో మిగులు బడ్జెట్ ఉండేదని, రాష్ట్రం కోలుకోకుండా కేసీఆర్ అప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అప్పులు కాదు.. అందిన కాడ చేబదులు కేసీఆర్ తీసుకొచ్చారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ఉద్యోగులకు జీతాలు వాయిదాల్లో

ఇచ్చారని బీఆర్ఎస్ పాలనను సీఎం రేవంత్ దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రంలో జీతాలు ఇవ్వలేని స్థితికి కేసీఆర్ తీసుకెళ్లారని సీఎం రేవంత్ విమర్శించారు. కాంట్రాక్టర్లు, సర్పంచులకు బకాయిలను కేసీఆర్ ఇవ్వలేదని, కేసీఆర్ సర్కార్ వల్లే మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని సీఎం ఆరోపించారు. బకాయిలు బకాసురుడు పెడితే.. కట్టే పాపం తనపై పడిందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. స్కూల్లోని పిల్లలకు మిడ్ డే మీల్స్ పెట్టేవాళ్లకు బకాయిలు పెట్టారని.. బీఆర్ఎస్ సర్కార్ అప్పులే కాదు.. తప్పులు కూడా చేసిందని సీఎం విమర్శించారు. దేశంలో ఎక్కడికి పోయినా ఇజ్జత్ పోయేలా కేసీఆర్ చేశారని, చంద్రశేఖర్ దెబ్బకు రాష్ట్రంలోని ప్రజలంతా బికారులయ్యామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తవ్వుతున్న కొద్దీ.. గుట్టల కొద్దీ అప్పులు బయటపడ్డాయని.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇదే వేదికపై నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై కూడా రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. దేశంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోదీ, ఆ ఉద్యోగాలు ఎవరికిచ్చారని నిలదీశారు. ఇక్కడ ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయని, వారు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. 'అక్కడ పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కాబట్టి మీ పప్పులు ఉడికాయి. బెంగాల్‌లో గెలవడానికి మీకు 15 ఏళ్లు పట్టింది.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం సేవే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు...

**●నిరుపేద యువకుడికి పునర్జన్మనిచ్చిన వైద్య బృందం**

**జన సముద్రం న్యూస్ జూన్ 30 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**





భద్రాచలం నియోజకవర్గం వెంకటాపురం మండలం, సుదిబాక గ్రామానికి చెందిన 28 ఏళ్ల యువకుడు మడప భాస్కర్ విద్యుత్ షాక్‌కు గురై శరీరంలో సుమారు 60 శాతం వరకు తీవ్ర కాలిన గాయాలతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. ప్రాణాలు కాపాడుకోవడానికి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించగా, సుమారు రూ.20 నుండి రూ.30 లక్షల వరకు ఖర్చు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ఈ కుటుంబం చికిత్స కోసం తమ పొలాలను కూడా విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇక చికిత్స కొనసాగించే స్థోమత లేక తీవ్ర ఆవేదనలో ఉన్న కుటుంబ సభ్యులు భద్రాచలం ఎమ్మెల్యే, ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ తెల్లం వెంకటరావు గారిని ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, రోగిని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలోని భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేర్పించి అవసరమైన వైద్య సేవలను అందించేలా చర్యలు చేపట్టారు.ఆసుపత్రిలో జనరల్ సర్జన్ అందుబాటులో లేని పరిస్థితుల్లో, స్వయంగా జనరల్ సర్జన్ అయిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు గారు నాలుగు నుంచి ఐదు గంటలపాటు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ బి. దేవరాజ్ ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ తాటి మల్లేష్, డాక్టర్ నికిత, డాక్టర్ కౌండిన్య, నర్సింగ్ సిబ్బంది, అనస్థీషియా బృందం, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సమిష్టిగా కృషి చేసి శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసి పేషంటును రక్షించారు. పేషంట్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇతర వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి క్లిష్టమైన కేసుకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు గారు స్వయంగా శస్త్రచికిత్స చేయడం అభినందనీయమని, డాక్టర్ తెల్లం వెంకట్రావు ను ప్రశంసించారు.

# వేయి స్తంభాల దేవాలయంలో అభయ హిందూ సేన

**●అధ్యక్షుడు రాధా మనోహర్ దాస్ ఆధ్యాత్మిక సందేశం**

**ఎల్కతుర్తి జూన్ 30(జనసముద్రం)**



హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో మంగళవారం సాయంత్రం అభయ హిందూ సేన అధ్యక్షుడు శ్రీ శ్రీ రాధా మనోహర్ దాస్ సందర్శించి శ్రీ రుద్రేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నాట్యమండపంలో భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ జన్మ భగవంతుని తెలుసుకునేందుకు లభించిన అత్యుత్తమ అవకాశమని పేర్కొన్నారు. కలియుగంలో భగవత్ సాక్షాత్కారానికి భగవన్నామ జపం, ఏకాదశి వ్రతాచరణ సులభ మార్గాలని వివరించారు. ప్రతి నెల రెండు సార్లు వచ్చే ఏకాదశి వ్రతాన్ని 8 నుండి 80 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు పాటించవచ్చని, దీని ద్వారా విశేష పుణ్యఫలం లభిస్తుందని తెలిపారు.అలాగే భగవద్గీత ప్రతి హిందువు నిత్యం చదవాల్సిన జీవన గ్రంథమని, దానివల్ల అనేక జీవన సమస్యలకు పరిష్కార మార్గాలు లభిస్తాయని చెప్పారు. గోరక్షణ అవసరాన్ని వివరించిన ఆయన, ప్రతి దేవాలయంలో గోశాలలు ఏర్పాటు చేసి గోవులను సంరక్షించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.తిలక ధారణ, తులసి మొక్క పెంపకం, పుణ్యక్షేత్ర దర్శనం, నది--సముద్ర స్నానాల ప్రాముఖ్యతను కూడా వివరించారు. తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించి సేవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. అలాగే శ్రీరామనవమి, వినాయక చవితి, దుర్గాష్టమి వంటి పండుగలను సామూహికంగా నిర్వహిస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.హిందూ ధర్మంలోని వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, రామాయణం, మహాభారతం వంటి మహాగ్రంథాలను చదివి ఆచరించడం ద్వారా జీవితం సార్థకమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి. అనిల్ కుమార్, సిబ్బంది మధుకర్, రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు దంపతులపై అసత్య ప్రచారాలు మంథని బిఆర్ఎస్ నాయకులకు మెట్‌పల్లి కాంగ్రెస్ తీవ్ర హెచ్చరిక

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మెట్‌పల్లి జూన్ 30 :**



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణి (సీనియర్ ఐఏఎస్ అధికారిణి)లపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలపై మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డీప్ ఫేక్, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వంటి ఆధునిక సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ, మంత్రి దంపతులపై అనుచిత పోస్టింగులు పెడుతున్న మంథని బిఆర్ఎస్ నాయకులకు వారు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు.
టీ.పి.సి.సి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మెట్ పల్లి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఒక గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మంత్రి పై, సీనియర్ ఐఏఎస్ అధికారిణి పై ఇష్టానుసారంగా పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి చిల్లర రాజకీయాలకు పాల్పడే వారికి తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. శ్రీధర్ బాబు కి కేవలం మంథని నియోజకవర్గంలోనే కాకుండా, యావత్ తెలంగాణ వ్యాప్తంగా ఒక నిబద్ధత గల మంచి నాయకుడిగా పేరుంది. రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు అశేషమైన అనుచర గణం, అభిమానులు ఉన్నారనే విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు మర్చిపోకూడదు.
ఇంకోసారి సోషల్ మీడియా వేదికగా ఇలాంటి పిచ్చి పిచ్చి పనులు చేస్తూ, వ్యక్తిగత దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని, తాము కూడా చేతులకు పని చెప్పాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. చట్టపరంగా, రాజకీయంగా తగిన బుద్ధి చెప్తామని, తక్షణమే ఇలాంటి అసత్య ప్రచారాలు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుతుబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్, యూత్ నాయకులు నల్లూరి సాగర్, బైండ్ల శ్రీకాంత్, దినేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతను వెంటనే పునరుద్ధరించాలి

**వెల్దండ,జూలై,01(జనసముద్రం న్యూస్)**



మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించిన భద్రతను వెంటనే పునరుద్ధరించాలని బీఆర్ఎస్ నాయకులు జంగిలి నిరంజన్, ముక్తాల శేఖర్ ముదిరాజ్ జంగిలి యాదగిరి గార్లు డిమాండ్ చేశారు. మంగళవారం వెల్దండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆరోపించారు.ప్రజా జీవితంలో చురుకైన పాత్ర పోషిస్తున్న నాయకులకు భద్రత కల్పించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఎలాంటి స్పష్టమైన కారణాలు వెల్లడించకుండా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కల్పించిన భద్రతను తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకులను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. భద్రత వంటి సున్నితమైన అంశాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం తగదని, ఇలాంటి చర్యలు ప్రజల్లో తప్పు సంకేతాలను పంపిస్తాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు గతంలో ఉన్న భద్రతను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిలి ప్రసాద్,ఎండీ అన్వర్,మహేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# శృంగేరీ పీఠాధీ శ్వరులు జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహా స్వామి వారి ఖమ్మం విజయ యాత్రను జయప్రదం చేయండి.

**జన సముద్రం న్యూస్ జూన్ 30 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**




శృంగేరి శ్రీ శారదా సంస్థానా ధీసులు జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారి విజయ యాత్రలో పాల్గొను నిమిత్తం ఖమ్మం నగరానికి వేం చేస్తున్న సందర్భంగా శృంగేరి మహా స్వామివారికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన స్వాగతం శుభ స్వాగతం తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఒ భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు తెలిపారు.జూలై 3, 4,5 తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్న కార్యక్రమవివరాలను నిర్వాహకులు తెలియజేశారు.జూలై 3వ తేదీ శుక్రవారం గొల్లగూడెం శారదాంబ దేవాలయం (గోశాల) ఖమ్మంశారదానగర్ లో,సా,,6.00 గం,,కు శ్రీ విధిశేఖర బారతీ సన్నిధానం వారికి పూర్ణకుంభ స్వాగతం, ధూళి పాదపూజ స్వాగత పత్ర సమర్పణ, గురువందన సభ, జగద్గురువుల అనుగ్రహ భాషణ ము. రాత్రి 8.30 ని,,కు జగద్గురువులచే శ్రీ శారద చంద్రమౌళీశ్వ రార్చన,భక్తులు పాదుకా పూజలు చేసుకోవచ్చును. జూలై 4 శనివారం గొల్లగూడెం శారదాంబ దేవాలయంలోఉదయం 7 గశీ3శీని. కు శ్రీ విద్యా గణపతి హోమం ఉ. 8.30 శ్రీ మఠంఅర్చకులచే శారదా చంద్రమౌళీశ్వ రార్చన, 9.00గశీ.కు శ్రీ శారదా ఆమ్ర వనములో జగద్గురువులచే మొక్కలు నాటుట,10.00 గం. కు భక్తులకు జగద్గురువుల దర్శనం, సాయంత్రం 6.00 గం.కు శ్రీ శృంగేరి విశిష్టత, వైభవం పై ప్రవచనం రాత్రి 8 గశీ.3శీ ని.కు జగద్గురువులచే చంద్రమౌళీశ్వరార్చన.జూలై 5వ తేదీ ఆదివారం ప్రభాత్ టాకీస్ దగ్గరలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఉదయం 9.00 గంటల నుండి శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారి అమృత హస్తములచే ఆంజనేయ, లక్ష్మణ సమేత శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్ల విగ్రహ-ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవము, మహా కుంభాభిషేక కార్యక్రమం నిర్వహించబడును. అనంతరం శ్రీ చరణుల అనుగ్రహ భాషణము. ఉదయం 10 గశీ30 ని. ల నుండి మధ్యాహ్నం1.00 గంట వరకు మహా స్వామి వారి దర్శనం భక్తులచే బిక్షా వందనం,పాదుకా పూజ జరుగును. సాయంత్రం 6 గ030 నిశీ.కు, జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహా స్వామి వారు శ్రీరామచంద్రుల గురవయ్య గారి బ్రాహ్మణ సత్రం, శ్రీ శృంగేరి శంకరమఠ సందర్శన, అనంతరం స్వామివారి అనుగ్రహ భాషణ ము జరుగును. కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ చంద్రమౌళీశ్వర శు భాశీస్సులతో మహాస్వామి వారి దీవెనలుపొందగలర నినిర్వాహకులు తెలిపారు.

# మృతిని కూటుంబానికి ఆర్థిక సహాయం.

**జన సముద్రం ప్రతినిధి పి. శ్రీనివాస్.**



చంద్రధన గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకులు ఓర్సు శ్రీశైలం. సోదరుడు, పెద్దన్నయ్య ఓర్సు రాజు.గత వారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు భారతీయ జనతా పార్టీ చంద్రధన గ్రామ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి వడ్డే శ్రీశైలం కుటుంబానికి రూ.33,000/- ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బక్కి కుమార్ ముదిరాజ్ .మాట్లాడుతూ... ఓర్సు రాజు. కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు బీజేపీ పార్టీ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని, నాయకులు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో చంద్రధన గ్రామ బీజేపీ నాయకులు, సీనియర్ నాయకులు భగవంతు , సుభాష్ , మాజీ వార్డు సభ్యులు ఎద్దుల వెంకటేష్, రాజు యాదవ్, ముసలి శాంతులు, కృష్ణవేణి, కుమ్మరి శేఖర్, వాల్లది శేఖర్, ఎరుగుమోను జంగయ్య, బోదాసు శంకర్, అయ్యప్ప చారి, నార్ల శేఖర్, కుమ్మరి మల్లేష్, మారమని మల్లేష్, మట్ట తిరుపతయ్య, ఫాలాది పాండు, నరసింహ, బజార్ల శేఖర్, అంజన్ రెడ్డి, ఆవుల వెంకటేష్, నిద్రము నరేష్, దన్నెడు రాజు, శ్రీనివాసు, చంద్రశేఖర్, రావిచెట్టు కుమార్, మంగలి శీను, నాగరాజు, కుమ్మరి సురేష్, పుణ్య నాయక్ తదితరులు, పాల్గోన్నారు

# అర్హులైన ప్రతి ఒక్క దళితునికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలి...

**●తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశు రాములు,పెంటమల్ల సుకన్య..**

**దామరచర్ల మండలం.జూన్ 30.(జనసముద్రం న్యూస్):**



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వీర్లపాలెం గ్రామం మరియు దామరచర్ల మండల కేంద్రంలోని దళితవాడలో సమస్యలను విస్తృతంగా పరిశీలించారు,ఇట్టి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు,పెంటమల్ల సుకన్యలు మాట్లాడుతూ దళితవాడల్లో నివసిస్తున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అలాగే వీర్లపాలెం దళిత కాలనీలో తాగునీరు,రహదారులు,పారిశుద్ధ్యం,డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు,ఇట్టి సమస్యలను ప్రభుత్వం వెంటనే గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం కింద ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి నిరంతర ఉపాధి కల్పించాలని ఉపాధి పనులను విస్తృతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు,అలాగే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన దళిత యువతకు రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందించాలని కోరారు,దళితులకు ప్రభుత్వం కేటాయించిన భూములకు వెంటనే భూపట్టాలు అందజేసి వాటి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,దామరచర్ల నుండి అడవిదేవులపల్లి వెళ్లే రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వాటికి నిధులు కేటాయించి నాణ్యమైన రోడ్ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు,అలాగే నిత్యావసర వస్తువుల ధరలు,జీవన వ్యయం రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయ కార్మికుల కూలీ రేట్లను పెంచి వారికి జీవన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు,దళితులు,వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తక్షణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బైరం దయానంద్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి మరియు చట్టాలని ఇంప్లిమెంట్ చేయాలి

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 30 జూన్**



ప్రతి మంగళవారం టీజీఎస్ ఆర్టీసీ రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది260వారం
పూలమాలము ఇప్పిచ్చినవారు రాణిగంజ్ డిపో మేనేజర్ కె రవీందర్ గారు డిపో సి ఐ ఎండి అలీ గారు డి రామచంద్ర మంజుల కండక్టర్ జీవన్ శ్రామిక్ కే రవీందర్ మేకల రాజేందర్ సిద్దాల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును జై భీమ్ జై జై భీమ్ మా తలరాతలు మార్చిన మహనీయునికి పూలమాల వేస్తూ నివాళులు అర్పించిన కార్మికులు

# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత: పిట్టల మహేందర్

**●సూరారంలో బీఆర్ఎస్ ఓటరు జాబితా సవరణ ప్రచారం**

**ఎల్కతుర్తి జూన్ 30(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భాషబోయిన నీల కొమురయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు. అలాగే ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు అవసరమైతే పరిశీలించి నమోదు చేసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ప్రతి యువకుడు తప్పనిసరిగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల బాబు, మాజీ ఎంపీపీ తంగెడ శాలిని మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ సర్పంచులు ఎర్రబెల్లి సంపత్ రావు, కుర్ర సాంబమూర్తి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సమ్మయ్య, బీఏ కొమురయ్య, శ్రీపతిరావు, ప్రహ్లాద రావు, దూలం సుధాకర్, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, రవీందర్ రావు, తక్కలపల్లి బాబురావు, హింగే భాస్కర్, పులింటి శ్రీనివాస్, బిట్ల రాజు, జేమ్స్ రాజ్, కొమురయ్య, కుమారస్వామి, అంజద్, రవీందర్ రాజు, సుధాకర్, బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు, మహిళలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని పేరుతో ఫ్రెండ్స్ అన్నదానం..

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మెట్ పల్లి జూన్ 30 :**



చిన్నతనం నుండి వారితో కలిసి మెలిసి తిరిగిన మిత్రుడు మైలారపు ప్రశాంత్ (సురేష్) గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందడంతో ఆయన పేరుతో ఫ్రెండ్స్ కల్చరల్ సభ్యులు మంగళవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బిట్లుగు కార్తీక్, ఆగ సురేష్, కమటం భరత్, పారిపెల్లి రాజు, చిట్యాల అరుణ్, కోట రాజేందర్, బాలే రాజ్ పాల్, కట్ట లక్ష్మణ్, , పారిపెల్లి సుధాకర్, రాంపెల్లి నాగేష్, సొగాల అంజి, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుంది,

**●రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 30, 2026: తెలంగాణ**

రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో గ్రామైక్య సంఘ భవనం, ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేయూత అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. గ్రామంలో 15 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి 2022-23 నిధులతో గ్రామైక్య సంఘ భవనం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా వివిధ వ్యాపార రంగాలలో మహిళా భాగస్వామ్యాన్ని స్వాగతిస్తూ అవసరమైన రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తుందని, మహిళా సంక్షేమంలో భాగంగా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళను కుటుంబ పెద్దగా గుర్తిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని తెలిపారు. రుణ సదుపాయం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మరింత రుణం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించే విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీలో



స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పెట్రోల్ బంకుల ఏర్పాటు, నిర్వహణకు మహిళా సంఘాలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి వచ్చే నెలాఖరుకు దాదాపు 1 వేయి ఇండ్లు పూర్తి కానున్నాయని, మిగతావి పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రేషన్ కార్డుదారులకు చౌక ధరలు దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ జిల్లాలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యరంగంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులను ఏర్పాటు చేసి వైద్య సేవలు మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంపొందించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల నుండి పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను సరిదిద్దుతూ రాష్ట్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, వివిధ వ్యాపారాలలో మహిళల భాగస్వామ్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, గుడిసెలలో ఉండేవారు, అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం



జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని పలు ప్రాంతాలలో మహిళ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మహిళా సంఘాల సమావేశాలు, ఇతర పనులకు వినియోగించుకోవచ్చని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు.

అనంతరం విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.

అతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని, ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదై ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు బి.ఎల్.ఓ. యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించిన అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ పూర్తి అయిన స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అతికించాలని, ఫారాల పూరణ, సమర్పణపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతాం,





**●రైతుల నుండి 2 లక్షల 88 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి నగదు జమ చేశాం...**

**●మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించాం...**

**●రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 30, 2026: తెలంగాణ**

రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక నుండి రైతు భరోసా లో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి హాజరై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్, వాకాటి శ్రీహరి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని రైతు వేదికల ద్వారా జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులను ఒక్కొక్కటిగా సరి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ లో భాగంగా 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 677 ఓట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసాలో భాగంగా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల రైతు భరోసా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ప్రస్తుతం 9 వేల కోట్ల రూపాయలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొత్తంగా 36 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కొరకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల కోట్ల రూపాయల బోనస్, 2 వేల కోట్ల రూపాయలతో పనిముట్లు, రైతు భీమా పథకం కొరకు 3 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతుల వద్ద నుండి 2 లక్షల 88 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 80 వేల కోట్ల రూపాయలు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 1 లక్ష 75 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగం కోసం ఖర్చు చేయడం జరిగిందని, సరాసరి ప్రతి నెల 6 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నష్టాలలో ఉన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను 1 వేయి కోట్ల లాభాలలోకి తీసుకురావడం జరిగిందని, సింగరేణి, విద్యుత్, ఆర్థిక, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేయడం జరిగిందని, రెవెన్యూ శాఖలో భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఇప్పటివరకు 11 వేల కోట్ల రూపాయలు ఆర్ టి సి సంస్థకు చెల్లించామని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్వహణ, పెట్రోల్ బంకులు నడిపించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, హైదరాబాద్ లోని ఐ.టి. సంస్థల మధ్య 1 వేయి కోట్ల రూపాయల భూమిని ఇందిరా మహిళ భవన్ కు కేటాయించి స్వయం సహాయక సంఘాల ద్వారా 150 షాపులు ఏర్పాటు చేసి నిర్వహణకు అవకాశం కల్పించడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపు 8 వేల స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఒకేసారి సమావేశం నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రాలలో ఇందిరా మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా గ్రూప్ 1 నిర్వహించి 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని, గ్రూప్ 2 లో 1 వేయి 100 మంది, అన్ని ప్రభుత్వ శాఖలలో దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి కాలానుగుణంగా దిగుబడి వచ్చే పంట సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా ప్రభుత్వమని, ప్రతి రంగానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 30, 2026: మంచిర్యాల**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న నైపుణ్య అభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే చర్యలలో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను సందర్శించారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుందని, ఈ క్రమంలో చెన్నూర్ మండల కేంద్రంలో



చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ తో కలిసి మునిసిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న



భోజనంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి ఫిజిక్స్ సబ్జెక్టులో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3, 4, 11 వార్డులలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని, ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేరుపాలెం బీచ్‌లో ఇద్దరు యువకులు గల్లంతు

**●ఒకరి మృతదేహం లభ్యం**

**●కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన యువకుడు గా గుర్తింపు**

**మొగల్తూరు జూన్ 28 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా**

పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌లో ఆదివారం వచ్చిన పర్యాటకల్లో ఇద్దరు యువకులు గల్లంతయినట్లు స్థానికుల సమాచారం కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన ఉమ్మా మహేశ్వరరావు (26) సముద్రంలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. అనంతరం స్థానికులు, మత్స్యకారులు చేసిన గాలింపు చర్యల్లో ఆయన మృతదేహాన్ని గుర్తించి ఒడ్డుకు తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దొరికిన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటన పేరుపాలెం బీచ్‌కు వచ్చిన పర్యాటకులను కూడా కలచివేసింది. సముద్రంలో స్నానం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.



# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 30, 2026:**

మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ పరిధిలోని చత్తపూర్ గ్రామంలో గల డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, ఇతర అధికారులతో కలిసి సందర్శించి డంపింగ్ యార్డ్, ఘన వ్యర్థాల




నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు తడి, పొడి చెత్తను ఇంటింటి నుండి తప్పనిసరిగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, వ్యర్థాల నిర్వహణలో మెరుగైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి ఇటీవల అకౌంట్స్ విభాగంలో పొంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఇలాంటి సంఘటనలు పునరాభరణం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కార్యాలయ భద్రత, నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యాలయ ఆవరణలో మీ-సేవ కేంద్రాన్ని సందర్శించి సేవలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ సేవలు నిమిత్తం మీ సేవా కేంద్రానికి వచ్చే ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ వసంత్, పర్యావరణ ఇంజనీర్ గోపికృష్ణ, రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి కమిషనరేట్ చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘరాణా మోసం

**మేడ్చల్ మల్కాజ్గిరి 30 జూన్ (జన సముద్రం న్యూస్):**

సుమారు 80 మంది నుంచి వివిధ కారణాలతో కొందరి దగ్గర వడ్డీల ఆశ చూపి, ఇంకొందరి దగ్గర చేబదులుగా దాదాపు 50 కోట్ల రూపాయలు పైగా డబ్బులు వసూలు చేసి పరారైన పబ్బ చంద్రశేఖర్ పబ్బ చంద్రశేఖర్ వా/రా లక్ష్మయ్య (50) నివాసము భగవాన్ కాలనీ, చక్రిపురం, కుషాయిగూడ. గత 30 సంవత్సరాలుగా శ్రీ వెంకటేశ్వర మార్కెటింగ్ పేరుతో సిమెంట్ డీలర్ వ్యాపారం చేస్తూ అందరికీ సుపరిచితుడు అయ్యాడు. ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ప్రధాన కార్యదర్శి అతనితో మాకు సుమారు 30 సంవత్సరాలుగా స్నేహబంధం ఉంది. తన కుటుంబానికి అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయని కూతురు వివాహం కుదిరిందని, తండ్రి ఆరోగ్యం సరిగా లేదు చికిత్స కోసం డబ్బులు కావాలని ఒకరికి తెలియకుండా ఒకరి వద్ద నుంచి చేయి బదులుగా డబ్బులు తీసుకున్నారు. భగవాన్ కాలనీలో 300 గజాలలో ఇంటి నిర్మాణం చేస్తున్నానని అందుకు డబ్బులు కావాలని,సిమెంట్ కంపెనీలకు ఈ నెలలో డబ్బులు డిపాజిట్ చేస్తే తనకు కొన్ని స్కీములు వర్తిస్తాయని, 50 లక్షల రూపాయలు జిఎస్టి చెల్లిస్తే మూడు కోట్లు రిలీజ్ అవుతాయని ప్రాధేయపడి మరి కొందరి వద్ద వడ్డీ ఆశ చూపి సుమారు 50 కోట్ల రూపాయలను అప్పుగా తీసుకున్నాడు. ఈనెల 22వ తేదీ నుంచి ఫోన్ స్విచాఫ్ చేసి ఎవరికీ అందుబాటులో లేదు. అతను అతని భార్య కనిపించడం లేదు. ఇద్దరు కూతుర్లను వాళ్ళ తమ్ముడు ఇంటి వద్ద వదిలేసి వెళ్ళాడు. వాళ్లను వాకబు చేయగా స్విట్జర్లాండ్ ట్రిప్ కు వెళ్లారని తప్పుడు సమాచారం ఇచ్చారు. మానవతా దృక్పథంతో కొందరు బాధితులు తెలిసిన వాళ్ళ వద్ద నుంచి డబ్బులు తీసుకువచ్చి మరీ ఇచ్చారు. ఇంట్లో శుభకార్యానికి పనికి వస్తాయి అనుకున్న డబ్బులను సైతం కల్లబొల్లి మాటలు చెప్పి రెండు మూడు రోజుల్లో ఇస్తానని తీసుకున్నాడు. మరికొందరు వడ్డీ వస్తుందని దాంతో పిల్లల ఫీజులు ఇంటి ఖర్చులు సరి పెట్టుకోవచ్చని ఆశపడి ఇచ్చిన వాళ్ళు ఉన్నారు. పబ్బ చంద్రశేఖర్ కు సంబంధించిన రెండు సెల్ ఫోన్ నెంబర్లు 98663 34655 , 92468 34655 కలవడం లేదు. పబ్బ చంద్రశేఖర్ మోసపూరితమైన మాటలు నమ్మి సుమారు 60 మంది బాధితులు ఆర్థికంగా నష్టపోయారు. బాధితులందరికీ తగిన న్యాయం చేయాలని మల్కాజిగిరి సిపి సుమతి ని కలవనున్న భాదితులు




# గ్రామాలలో విచ్చలవిడిగా వందలాదిగా ఇసుక కుప్పలు పట్టించుకోని అటవీశాఖ రెవెన్యూ

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి కానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కండ్లే శ్రవణ్ కుమార్**

జూన్ 30 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో అక్రమంగా దాదాపుగా రెండు మూడువేల ఇసుక ట్రిప్పులు గోదావరి నుండి ట్రాక్టర్లతో తరలించి కుప్పలు కుప్పలుగా పోసి అందులో నుండి ఆ యొక్క ఇసుకను వారికి ఇష్టం వచ్చినంత అధిక రేటుకు గ్రామాలలో ఉన్న సిసి రోడ్లకు అక్రమంగా అమ్ముతున్నప్పటికీ అటవీశాఖ ఇటు రెవెన్యూ అధికారులు



ఏం చేస్తున్నారని జన్నారం మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి గ్రామాలలో నిలువలు ఉంచిన ఇసుక కుప్పలపై వెంటనే రెవిన్యూ అటవీశాఖ అధికారులు ఇసుక కుప్పలపై రైడ్ చేసి వాటిని సీజ్ చేసి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా రెవెన్యూ అటవీశాఖ అధికారులు ఈ యొక్క ఇసుక కుప్పలను టెండర్లు వేసి నిరుపేదలకు తక్కువ రేటుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లకు ఆ ఇసుకను తరలించాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అటు రెవెన్యూ ఇటు ఫారెస్ట్ అధికారులను కోరుకుంటున్నారు

# వినియోగదారులకు మరింత వేగవంతమైన, పారదర్శక విద్యుత్ సేవలందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ సమగ్ర నెట్‌వర్క్ మ్యాపింగ్ కార్యక్రమం ప్రారంభం

విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, విద్యుత్ అంతరాయాలను వేగంగా గుర్తించడం, వినియోగదారులకు సత్వర సేవలు అందించడం లక్ష్యంగా తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్) 2026 జూలై 1వ తేదీ నుండి తన పరిధి వ్యాప్తంగా సమగ్ర విద్యుత్ నెట్‌వర్క్ మ్యాపింగ్ డ్రైవ్‌ను ప్రారంభిస్తోంది. తొలి దశలో ఈ కార్యక్రమాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (జఖ=జు) పరిధిలో అమలు చేయనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ మార్గదర్శకత్వంలో విద్యుత్ రంగాన్ని సాంకేతికంగా మరింత అభివృద్ధి చేసి, వినియోగదారులకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితిష్ వి. పాటిల్ ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా 132/33 కేవీ ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ల నుంచి 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, 11 కేవీ ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు), చివరకు ప్రతి వినియోగదారుడి సర్వీస్ కనెక్షన్ వరకు పూర్తి విద్యుత్ నెట్‌వర్క్ అనుసంధానాన్ని డిజిటల్ రూపంలో ఖచ్చితంగా నమోదు చేయనున్నారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో వినియోగదారుల సర్వీసులు, సంబంధిత డీటీఆర్‌లు, ఫీడర్ల మధ్య అనుసంధాన వివరాలు పూర్తిస్థాయిలో డిజిటల్ మ్యాపింగ్ కాలేదు. ఈ కార్యక్రమం ద్వారా ఆ లోటును పూర్తిగా తొలగించి, విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత ఆధునికీకరించనున్నారు. ఈ మ్యాపింగ్ పూర్తయిన తర్వాత ఒక వినియోగదారుడి ఇంటికి విద్యుత్ ఏ ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ నుంచి, ఏ 33 కేవీ ఫీడర్ ద్వారా, ఏ 11 కేవీ ఫీడర్ ద్వారా, ఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా చేరుతుందనే పూర్తి సమాచారం ఒకే డిజిటల్ వేదికపై అందుబాటులో ఉంటుంది. దీంతో విద్యుత్ నెట్‌వర్క్‌పై సంపూర్ణ దృశ్యమానత (చీవ్షశీతీని ఎఱంఱఎఱశ్రీఱ్‌ఎ) లభిస్తుంది.

### కార్యక్రమంలో చేపట్టే ముఖ్య చర్యలు

ఈ కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్ ఇంజినీర్లు ప్రతి 11 కేవీ ఫీడర్‌కు అనుసంధానమైన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్ట్రక్చర్ కోడ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ధృవీకరిస్తారు. జూలై నెల బిల్లింగ్ ప్రక్రియలో మీటర్ రీడర్లు ప్రతి డీటీఆర్‌ను సందర్శించి, ఆయా ట్రాన్స్‌ఫార్మర్లకు అనుసంధానమైన వినియోగదారుల సర్వీసులను ఖచ్చితంగా మ్యాపింగ్ చేస్తారు.

ఈ ప్రక్రియ ద్వారా ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ 33 కేవీ ఫీడర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ 11 కేవీ ఫీడర్ డీటీఆర్ వినియోగదారుడి సర్వీస్ అనే పూర్తి విద్యుత్ నెట్‌వర్క్ శ్రేణి ధృవీకరణ జరుగుతుంది. దీంతో విద్యుత్ వ్యవస్థలో ఖచ్చితత్వం పెరిగి, నెట్‌వర్క్ నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుంది.

### వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు

ఈ కార్యక్రమం అమలులోకి వచ్చిన తరువాత విద్యుత్ అంతరాయాలను మరింత వేగంగా గుర్తించడం సాధ్యమవుతుంది. వినియోగదారుడు 1912 కాల్ సెంటర్, టీజీఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్, వాట్సాప్, వెబ్ పోర్టల్ లేదా ఇతర డిజిటల్ వేదికల ద్వారా ఫిర్యాదు నమోదు చేసిన వెంటనే ఆ సర్వీస్ ఏ డీటీఆర్‌కు, ఏ ఫీడర్‌కు అనుసంధానమై ఉందో వ్యవస్థ స్వయంచాలకంగా గుర్తిస్తుంది. దీంతో సమస్య 33 కేవీ ఫీడర్ స్థాయిలో ఉందా, 11 కేవీ ఫీడర్ వద్ద ఉందా, డీటీఆర్ వద్ద ఉందా లేదా వ్యక్తిగత సర్వీస్ కనెక్షన్ వద్ద ఉందా అనే విషయం తక్షణమే నిర్ధారణ అవుతుంది. ఫలితంగా ఫిర్యాదుల పరిష్కార సమయం గణనీయంగా తగ్గి, విద్యుత్ సరఫరా త్వరగా పునరుద్ధరించబడుతుంది. అలాగే విద్యుత్ సరఫరా నిలిచిపోవడానికి గల కారణాలు, పునరుద్ధరణకు పట్టే అంచనా సమయం వంటి వివరాలను వినియోగదారులకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించే అవకాశం కలుగుతుంది.

### విద్యుత్ సంస్థకు కలిగే ప్రయోజనాలు

ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ సంస్థకు పూర్తి నెట్‌వర్క్ విజిబిలిటీ లభిస్తుంది. ఏ సబ్‌స్టేషన్‌కు ఏ ఫీడర్లు, ఏ ఫీడర్‌కు ఏ డీటీఆర్‌లు, వాటికి ఏ వినియోగదారులు అనుసంధానమై ఉన్నారనే సమాచారం ఒకే వేదికపై అందుబాటులో ఉంటుంది. విద్యుత్ అంతరాయాలు, లోపాలను ఖచ్చితంగా గుర్తించడం, నిర్వహణ ఖర్చులను తగ్గించడం, లోడ్ మేనేజ్‌మెంట్‌ను మెరుగుపరచడం, భవిష్యత్ మౌలిక వసతుల ప్రణాళికలను శాస్త్రీయంగా రూపొందించడం సులభతరం అవుతుంది. అలాగే స్మార్ట్ గ్రిడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అవుటేజ్ మేనేజ్‌మెంట్, ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ వంటి ఆధునిక వ్యవస్థల అమలుకు ఇది బలమైన పునాదిగా నిలుస్తుంది.

### అత్యాధునిక డిజిటల్ ప్లాట్‌ఫారమ్

నెట్‌వర్క్ మ్యాపింగ్‌కు అనుసంధానంగా టీజీఎస్పీడీసీఎల్ ఐటీ విభాగం ఒక సమగ్ర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేస్తోంది. ఈ వ్యవస్థ ద్వారా వినియోగదారుల నుంచి అందే ఫిర్యాదులను రియల్ టైమ్‌లో విశ్లేషించి, విద్యుత్ అంతరాయం ఎక్కడ సంభవించిందో స్వయంచాలకంగా గుర్తించే సౌకర్యం అందుబాటులోకి రానుంది. దీంతో ఫీల్డ్ సిబ్బంది మరింత వేగంగా స్పందించి, లోపాలను సరిచేసి, విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించగలుగుతారు. వినియోగదారులకు పారదర్శకమైన, సమర్థవంతమైన, సాంకేతిక ఆధారిత సేవలను అందించడంలో ఇది కీలక మైలురాయిగా నిలవనుంది. ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితిష్ వి. పాటిల్ మాట్లాడుతూ, "విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సాంకేతికత, డిజిటలైజేషన్‌ను విస్తృతంగా వినియోగించడం ద్వారా వినియోగదారులకు వేగవంతమైన, పారదర్శకమైన, నమ్మకమైన సేవలను అందించడమే మా లక్ష్యం. ఈ సమగ్ర నెట్‌వర్క్ మ్యాపింగ్ కార్యక్రమం భవిష్యత్ విద్యుత్ పంపిణీ వ్యవస్థకు బలమైన పునాది వేయడంతో పాటు వినియోగదారుల సేవల్లో నూతన ప్రమాణాలను నెలకొల్పుతుంది" అని తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం..

- **హరీష్ రావు, కేటీఆర్ అబద్ధపు ప్రచారాలను రైతులు తిప్పికొట్టాలి:**
- **ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**
- **పదేళ్లలో రైతుల కోసం బిఆర్ఎస్ ఖర్చు చేసింది**
- **2,88,670 కోట్ల రూపాయలు మాత్రమే**
- **రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసింది 1,56,496 కోట్ల రూపాయలు**

" రైతుల సంక్షేమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంటే.... పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, అప్పుల ఊబిలోకి నెట్టిన మాజీ పాలకులకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. రాష్ట్రంపై బావ, బామ్మర్దులు (కేటీఆర్, హరీష్ రావు) అడ్డగోలుగా అబద్ధపు కట్టుకథలు అల్లుతూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రైతాంగం తిప్పికొట్టాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు.




"పది సంవత్సరాల ఆనాటి పాలనలో మంత్రులుగా పనిచేసిన హరీష్ రావు, కేటీఆర్ ఈరోజు బావ, బామ్మర్దులుగా కలిసి రోజుకో అబద్ధాన్ని సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేశాక కూడా బాధ్యతారహితంగా మాట్లాడుతున్న తీరు బాధాకరం" అని ఆయన విమర్శించారు. ప్రభుత్వంపై అడ్డగోలుగా ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల కోసం జరిగిన ఖర్చుతో పోలిస్తే, తమ ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో పనిచేస్తుందని గణాంకాలతో సహా వివరించారు. "గత ప్రభుత్వం పదేళ్లలో రైతుల కోసం కేవలం 2,88,670 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసింది. అంటే నెలకు సగటున 2,532 కోట్లు, ఏడాదికి 30,364 కోట్లు మాత్రమే వెచ్చించారు. కానీ, మా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండున్నర ఏళ్లలోనే 1,56,496 కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చు చేసింది. అంటే నెలకు 5,217 కోట్ల చొప్పున, ఏడాదికి 62,604 కోట్ల రూపాయలను రైతు సంక్షేమం కోసం వెచ్చిస్తున్నాం. ఇది గత పాలకులు ఖర్చు చేసిన దానికంటే రెట్టింపు" అని ఆయన స్పష్టం చేశారు. గత పాలకులు తెచ్చిన 8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని తమ ప్రభుత్వం మోస్తోందని గుర్తు చేశారు. ఆ అప్పులకు సంబంధించి కేవలం రెండున్నర ఏళ్లలోనే 2,08,557 కోట్ల రూపాయలను బ్యాంకుల వడ్డీలు, అసలు చెల్లింపులకే ఖర్చు చేశామని తెలిపారు. ఆర్థికంగా ఇన్ని చిక్కులున్నా, ఎక్కడా వెనకడుగు వేయకుండా రైతు సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, ఆరు నూరైనా సరే రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని పునరుద్ఘాటించారు. రైతు రుణమాఫీ చేసిన తరహాలోనే సన్న వడ్లకు బోనస్ ఇచ్చినట్టుగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం రైతు భరోసాను నిరంతరాయంగా కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులంతా వ్యవసాయాన్ని పండుగలా చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వంపై అడ్డగోలుగా తప్పుడు ప్రచారాలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను కోరారు.

# రాజమండ్రి " సెంట్రల్ జైల్ " భద్రతకు ప్రమాదంగా మారుతుందా !

- **ఆంధ్రప్రదేశ్ సినిమా టోపోగ్రాఫి మంత్రి కి అవమానం . తమిళనాడు సినిమా షూటింగ్ లకు "ఆహ్వానం"-**
- **మేడా శ్రీనివాస్ , రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్**

జైలు నిబంధనలను అతిక్రమించి రాజమండ్రి సెంట్రల్ జైలు అధికార దుర్వినియోగ చర్యలకు కేంద్ర బిందువుగా మారిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసారు .ఈ మధ్య కాలములో యోగా డే సందర్భంగా సెంట్రల్ జైల్లో ఏర్పాటు చేసిన యోగా క్లాసెస్ కు ఉన్నత అధికారులు , ఆంధ్రప్రదేశ్ సినిమా టోగ్రాఫి మంత్రివర్యులు కందుల దుర్గేష్ అతిధులుగా హాజరైన కార్యక్రమంకు తోడుగా వచ్చిన సెక్యూరిటీ సిబ్బందిని సైతం జైలు ఆంక్షలు పేరుతో నిలువరించి మంత్రిని , ఉన్నత అధికారులను అవమానించినట్టుగా వార్తలు బగ్గు మన్నాయన్నారు . తమిళనాడు కు చెందిన వండర్ బార్ ఫిలిమ్స్ ప్రొడెక్షన్ మేనేజర్ ఎన్. యు. నాగేశ్వరావు సినిమా షూటింగ్ పేరుతో చేసుకున్న దరఖాస్తుకు నిబంధనలను అతిక్రమించి షూటింగ్ కు ఎలా అనుమతి ఇచ్చారు .అత్యంత హై సెక్యూరిటీ జోన్ అయినటువంటి రాజమండ్రి సెంట్రల్ జైల్ సినిమా షూటింగ్ కు అనుమతి ఇవ్వాలంటే జైలు సూపరింటెండెంట్ , ఆ శాఖ అనుమతి ఒక్కటే సరిపోతుందా ! ప్రభుత్వంలో గల కీలక విభాగాల అనుమతి అక్కరలేదా ! అను ప్రశ్నకు జైలు అధికారులు సమాధానం చెప్పాలి .గత సంవత్సరం 7 వ నెలలో జైలు ప్రక్కనే ఆనుకుని వున్నటు వంటి నారాయణపురం లో గల ఒక అపార్ట్మెంట్ టెర్రస్ నుండి ఒక విద్యార్థి తల్లిదండ్రులు ముద్దుగా కొనిచ్చిన డ్రోన్ కెమెరా జైలు ఆకాశ సరిహద్దు దాటి వచ్చిందని , జైలుకు పెద్ద ప్రమాదమే వాటిల్లినట్టు మా జైలు భద్రత కు అత్యంత ప్రమాదం జరగబోతుందని



భావించిన జైలు అధికారి స్థానిక 1వ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించి ఆ విద్యార్ధి కుటుంబాన్ని తీవ్రమైన క్షోభకు గురించేశారు .నేడు తమిళనాడు సినిమా షూటింగ్ కు హీరో ధనుష్ , హీరోయిన్ సాయి పల్లవి, మరో అగ్ర నటుడు ముమ్మొట్టి హాజరైన రాజమండ్రి జైలు షూటింగ్ కు డ్రోన్ కెమెరా , 2 స్టిల్ కెమెరాలు , 2 పెద్ద అదునాతన కెమెరాలు , 40 అడుగులు క్రైన్, ఒక జిమ్మి క్రైన్ , ట్రాలీలు, ట్రాక్ ఎక్యూప్మెంట్ ఇలాంటి భద్రతా ప్రమాణాలకు ప్రమాదం కల్పించే మరి కొన్ని వాటికి ఎవరి ఆదేశాల మేరకు అనుమతులు ఇచ్చారు . ఆకాశ సరిహద్దు దాటి నందుకే ఒక విద్యార్థి డ్రోన్ ఎగుర వేసి నందుకు పోలీస్ కేసు నమోదు చేయించారు . అలాంటిది జైలు ప్రాగణం లోనే డ్రోన్ , ఇతర కెమెరా లకు అనుమతి ఇచ్చారు . ఇందుకు ప్రభుత్వం సుమోటో గా స్పందించి జైలు అధికారుల పై చట్ట పరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకుంటుంరా ! లేదా ! అత్యంత నిషేధిత ప్రాంతం అయిన రాజమండ్రి సెంట్రల్ జైలు ల్లోకి షూటింగ్ పేరుతో సుమారు 8 పెద్ద వాహనాలు, పెద్ద పెద్ద బ్యాగ్ లలో లగేజీలు సరైన చెక్కింగ్ లేకుండానే జైల్లోకి నిబంధనలను అతిక్రమించి పంపించారు . ఇది కాకుండా సుమారు 200 మంది క్రూ సిబ్బంది, 150 మంది జూనియర్ ఆర్టిస్ట్ లు, 10 ప్రధాన ఆర్టిస్టులు కు ఒక వారం రోజులు పాటు నైట్ షూటింగ్ లతో పాటుగా జైలును వండర్ బార్ ఫీలిమ్స్ ఆదినంలో తీసుకున్నారు . జైల్లో కి వెళ్లిన వాహనాలకు , ఇతర టెక్నీషియన్స్ కు, జూనియర్ ఆర్టిస్ట్ లకు సమగ్ర పరిశీలన లేకపోయింది . ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు కందుల దుర్గేష్ , ఇతర అధికారుల భద్రత సిబ్బంది ని మాత్రం జైలు రూల్స్ అంటు అవమానించి జైలు అధికారులు ఆహాన్ని చాటుకున్నారు . ఈ మొత్తం సినిమా షూటింగ్ ఏర్పాట్లకు నిబంధనలను బేఖాతరు చేస్తు ఒక ఆమాత్యుడు చక్రం తిప్పినట్టు అనధికార వార్తలు గుప్పు మంటున్నాయి . ఈ మొత్తం షూటింగ్ కార్యక్రమం జైలు లో ఒక వారం పాటు నిర్వహించుకోవటానికి బారిగానే ముడుపులు ఒకరి నుండి ఒకరికి మారినట్టు విశ్వాసనీయ వర్గాల భోగట్టా అంటున్నారు ..అత్యంత నిషేధిత ప్రాంతమైన రాజమండ్రి సెంట్రల్ జైలు వంటి కేంద్రంలో ఇలాంటి సినిమా షూటింగ్ లకు ఇతర కీలక ప్రభుత్వ విభాగాల అనుమతి కూడా తప్పనిసరిగా వుండాలి . వండర్ బార్ ఫిలిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సినిమా షూటింగ్ ను తక్షణమే రద్దు చేసి నిబంధనలకు విరుద్ధంగా సినిమా షూటింగ్ లకు ఆదేశాలు జారి చేసిన జైలు అధికారులపై చర్యలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సిద్ధ పడాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు ..

# ప్రభుత్వ ఆరోగ్య సేవలు ప్రజలకు నూటికి నూరు శాతం అందించాలి

- **ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి**
- **వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆన్‌లైన్ సమీక్ష**

జిల్లాలో ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు, వైద్య సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ నూటికి నూరు శాతం అందేలా సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఆన్‌లైన్ జూమ్ సమావేశం నిర్వహించి ఆరోగ్య సేవల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది విధులకు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన వాతావరణం, మరుగుదొడ్ల నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి రోగులకు అనుకూలమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మరమ్మతులు, ఇతర మౌలిక వసతులను వెంటనే గుర్తించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఆదర్శవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ఆన్‌లైన్ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలిత దేవి , జిల్లా స్థాయి ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో జూలై 3న క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంగారెడ్డి ప్లేస్‌మెంట్ సెల్ మరియు రసాయన శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ ఫార్మా సంస్థ డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ ఫార్మా అప్రెంటిస్ ప్రోగ్రామ్‌కు సంబంధించి క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను జూలై 3, 2026 (శుక్రవారం) ఉదయం 9:30 గంటలకు కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. ఎం. ప్రవీణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 2026 సంవత్సరంలో బి.ఎస్‌సి. (కెమిస్ట్రీ) పూర్తి చేసిన విద్యార్థులు (పీుజ, ద్గీజ తదితర గ్రూపులు) పాల్గొనడానికి అర్హులని తెలిపారు. అభ్యర్థులు ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిలలో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలని, తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగి ఉండటంతో పాటు ఫార్మా పరిశ్రమలో కెరీర్‌ను నిర్మించాలనే ఆసక్తి ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ బొల్లారం-ుూ× యూనిట్లలో ఫార్మా అప్రెంటిస్‌గా శిక్షణ అందించడంతో పాటు ప్రాక్టికల్ అనుభవం, సర్టిఫికేషన్, వార్షికంగా రూ. 2.10 లక్షల స్టైపెండ్, ఉచిత క్యాంటీన్ సౌకర్యం, వ్యక్తిగత ఆరోగ్య బీమా, సబ్సిడీతో ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్లు, మార్కుల మెమోలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్/పాన్/పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు కార్డు, చిరునామా రుజువు, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఒరిజినల్స్‌తో పాటు జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు సంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో చదివిన అర్హత కలిగిన బి.ఎస్‌సి. కెమిస్ట్రీ పట్టభద్రులు కూడా ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రొ. ఎం. ప్రవీణ కోరారు. ఈ అవకాశం విద్యార్థుల కెరీర్‌కు బలమైన పునాది వేయడంలో ఎంతో దోహదపడుతుందని ఆమె తెలిపారు.

# పోతేపల్లిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.!

**వెల్దండ, జూలై,01(జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో కామినేని ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ సాత్విక ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి సుమారుగా 220 మంది హాజరయ్యారు. ఇందులో భాగంగా అన్ని ఆరోగ్య సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. సందర్భంగా సర్పంచ్ కొండల్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామినేని ఆసుపత్రి సీనియర్ ఎగ్జిక్యూటివ్ కే దేవేందర్ రావు,ఉప సర్పంచ్ శారద బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు మరి. అశోక్ కుమార్ యూ బాలు వావిళ్ళ కొండల్ యాదవ్, ఉడుత శివ యాదవ్ ఆ శివ కుమార్ దగ్గర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

## కల్వకుర్తి సీనియర్ సివిల్ న్యాయ మూర్తి ముదికొండ రాజు

**వెల్దండ,జూలై,01(జనసముద్రం న్యూస్)**

కోర్టు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్గి ఉండాలని కల్వకుర్తి సీనియర్ సివిల్ న్యాయమూర్తి ముదికొండ రాజు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ రైతు వేదికలో ఉచిత న్యాయ సలహా అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి సీనియర్ సివిల్ న్యాయమూర్తి ముదికొండ.రాజు పాల్గొని మాట్లాడుతూ..రాజీ మార్గమే రాజ మార్గమని, కోర్టు కేసుల్లో ఇరుపక్షాల రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. చట్ట ప్రకారం మధ్యవర్తితం ద్వార కేసులను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి రాజు ని మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ యుగేందర్ రెడ్డి, బార్ కౌన్సిల్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేష్,సీనియర్ న్యాయవాది చిందంకృష్ణయ్య, మల్లేష్, గ్రామ కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గోడుల కొండయ్య, గుద్దటి కిష్టల్, మసిగుండ్ల వెంకటేశ్, ముదికొండ కవిత రమేష్,మారేపల్లి మంజుల శ్రీను, నాయకులు ఎండీ రషీద్, చిమ్ముల తిరుపతి రెడ్డి, కొయ్యల పుల్లయ్య, మట్ట భరత్ గౌడ్, మట్ట విష్ణు,రేవల్లి రాజు, జంగిలి ఆనంద్ రాజు,మట్ట మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబో..

## సుబ్రమణ్యస్వామిపై నాగవంశీ వ్యాఖ్యలపై దుమారం






యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ప్రకటించిన సరికొత్త మైథలాజికల్ చిత్రం అప్పుడే సోషల్ మీడియాలో ఒక పెద్ద వివాదానికి కేంద్రబిందువుగా మారింది. సుబ్రహ్మణ్య స్వామి నేపథ్యంతో రాబోతున్న ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ భారీ అంచనాలను పెంచినప్పటికీ, నిర్మాత సూర్యదేవర నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక క్యాప్షన్ తమిళ నెటిజన్లకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. మురుగన్‌ను ఉద్దేశించి ఆయన ఉత్తరాదిన జన్మించి, హృదయభూమిలో రూపుదిద్దుకుని, దక్షిణాదిన పూజలందుకుంటున్నాడు అని పోస్ట్ చేయడమే ఈ వివాదానికి ప్రధాన కారణమైంది. తమిళ సంస్కృతి, ప్రాచీన సంగం సాహిత్యం ప్రకారం మురుగన్‌ను తమిళుల దేవుడు అని పిలుస్తారు కాబట్టి, ఆయనను ఉత్తరాదిన జన్మించాడని అనడంపై తమిళ సినీ ప్రియులు తీవ్రంగా మండిపడుతున్నారు. అంతేకాకుండా, అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తమిళానికి బదులు సంస్కృత శ్లోకాన్ని ఉపయోగించడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ సినిమాను బాయ్‌కాట్ చేయాలంటూ ఎక్స్ లో ట్రోల్స్ చేస్తున్నారు. అయితే మరోవైపు, పురాణాల ప్రకారం శివపార్వతుల కుమారుడైన కార్తికేయుడు హిమాలయాల్లో జన్మించాడని, దేవుడిని ఒక ప్రాంతానికే పరిమితం చేయలేమని మరికొందరు నెటిజన్లు నాగవంశీ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. ఈ సున్నితమైన భక్తిరస సబ్జెక్ట్‌ను సాంస్కృతిక విలువలకు భంగం కలగకుండా ఎంతో జాగ్రత్తగా తెరకెక్కించాలని పలువురు మేకర్స్‌ను కోరుతుండగా, కేవలం ఒక్క పోస్టర్‌ను చూసి సినిమాను జడ్జ్ చేయవద్దని ఎన్టీఆర్ అభిమానులు మద్దతుగా నిలుస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్ర వివాదంపై హారిక అండ్ హాసిని క్రియేషన్స్ టీమ్ ఇంకా ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వనప్పటికీ, ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న క్రేజ్ మరియు అంచనాలు మాత్రం దేశవ్యాప్తంగా రోజురోజుకూ రెట్టింపవుతున్నాయి.

# అజయ్ దేవగణ్ చౌహాన్ సినిమా టీజర్ విడుదల

## చిత్రంలో సంభాషణలపై క్షత్రియుల అభ్యంతరం



బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు నీరజ్ యాదవ్ తెరకెక్కిస్తున్న 'చౌహాన్' సినిమా టీజర్ విడుదలైన కొన్ని రోజుల్లోనే తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాపై క్షత్రియ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. ముఖ్యంగా ఈ చిత్ర టీజర్‌లో అజయ్ దేవ్‌గణ్ పలికిన 'పఠానులకు చెప్పండి, చౌహాన్ వస్తున్నాడు' అనే వివాదాస్పద డైలాగ్ సోషల్ మీడియా వేదికగా పెను దుమారాన్ని రేపుతోంది. కాశ్మీర్ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పెల్లెట్ గన్‌ల వాడకంపై ఉన్న సంభాషణలు, మతపరమైన అంశాలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని నెటిజన్లతో పాటు నటి స్వరా భాస్కర్ వంటి పలువురు ప్రముఖులు సైతం ఇప్పటికే విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తాజాగా క్షత్రియ పరిషత్ ఈ చిత్రంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక సుదీర్ఘ బహిరంగ లేఖను విడుదల చేయడం సినిమా పరిశ్రమలో మరియు రాజకీయ వర్గాలలో తీవ్ర సంచలనంగా మారింది. క్షత్రియ పరిషత్ తమ ప్రకటనలో ఈ చిత్రాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. ప్రస్తుత సమాజంలో స్వార్థపూరిత రాజకీయ లబ్ధి కోసం, ఓట్ల వేట కోసం చౌహాన్ వంశం పేరును మరియు రాజ్‌పుత్ సమాజ అస్తిత్వాన్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడింది. రాజ్‌పుత్ చరిత్ర అనేది ఎన్నికల ప్రచారాలకు లేదా బాధ్యతారహితమైన మీడియా సంచలనాలకు వాడుకునే రాజకీయ వస్తువు కాదని వారు స్పష్టం చేశారు. చిత్ర నిర్మాతలు కేవలం వివాదాలు సృష్టించి లాభపడాలనే ఉద్దేశంతోనే ఇలాంటి సున్నితమైన అంశాలను తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌పుత్ వారసత్వాన్ని వివాదాలకు ఎరగా వేయకూడదని డిమాండ్ చేశారు. అయితే ఈ మొత్తం వివాదంపై మరియు క్షత్రియ పరిషత్ లేఖపై చౌహాన్ చిత్ర యూనిట్ కానీ, హీరో అజయ్ దేవ్‌గణ్ కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు.


# అల్లరి నరేశ్..మళ్లీ కామెడీ ట్రాక్

## కొత్త మూవీ రంభ ఊర్వశి మేనక ఫస్ట్ లుక్ విడుదల



కామెడీ కింగ్ అల్లరి నరేష్ మంగళవారం తన పుట్టినరోజును జరుపుకున్నారు. అయితే ఈ ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకుని తన అభిమానులకు ఆయన ఒక అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు. తన కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 65వ సినిమా టైటిల్‌ను, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా ప్రకటిస్తూనే, సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ఖరారు చేశారు. ఈ చిత్రానికి 'రంభ ఊర్వశి మేనక' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ సరికొత్త సోషియో ఫాంటసీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది. ఈ చిత్రానికి చంద్ర మోహన్ చింతడ దర్శకత్వం వహిస్తుండగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ కలయికలో వస్తున్న మొదటి ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. 'యముడికి మొగుడు' సినిమా తర్వాత దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం అల్లరి నరేష్ మళ్లీ ఒక ఫాంటసీ జానర్ వైపు అడుగులు వేస్తుండటంతో

ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ విషయానికి వస్తే, ఇది నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఆకాశంలో మేఘాల మధ్య దేవలోకానికి వెళ్లే మెట్లపై అల్లరి నరేష్ ఎంతో స్టైలిష్‌గా కూర్చుని ఉండటం, ఆయన చేతిలో రంభ, ఊర్వశి, మేనకల పేర్లు రాసి ఉన్న ఒక పురాతన శాసనం పట్టుకుని ఉండటం పోస్టర్‌లో కనిపిస్తోంది. అలాగే ఆయన చుట్టూ మేఘాలలో అప్సరసలు విహరిస్తున్న దృశ్యం ఫాంటసీ ఎలిమెంట్స్‌ను అద్భుతంగా ఎలివేట్ చేస్తోంది. రంగురంగుల గ్రాఫిక్స్‌తో, వైవిధ్యమైన డిజైన్‌తో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే.. ఇంద్రలోకానికి, భూలోకానికి మధ్య జరిగే ఒక మాయాజాలం, అందులో నుంచి పుట్టే కడుపుబ్బ నవ్వించే కామెడీ, ఊహించని ట్విస్టులతో ఈ సినిమా సాగనుందని స్పష్టమవుతోంది. ఈ భారీ విజువల్ కామెడీ డ్రామాలో వెన్నెల కిషోర్, నరేష్ వికె, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా, ఛోటా కె ప్రసాద్ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




# టాక్సిక్ ఓ అద్భుతమైన అనుభం

## నటి హ్యూమా ఖురేషీ ఆసక్తికర వ్యాఖ్యలు

'కేజీఎఫ్' చిత్రాల విజయాల తర్వాత కథానాయకుడు యశ్ నుంచి రానున్న సినిమా 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రంపై నటి హ్యూమా ఖురేషీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన 9 నిమిషాల కట్‌ను వీక్షించిన ఆమె, సినిమా విజువల్ ట్రీట్‌గా ఉండనుందని స్పష్టం చేశారు. ఈ సినిమాలో యశ్‌తో కలిసి పనిచేసిన తర్వాత, నేను ఆయనకు అభిమానిని అయ్యాను. అంతకుముందు ఆయనొక పెద్ద స్టార్, ఆయనకు భారీ ఫాలోయింగ్ ఉంది అని మాత్రమే నేను అనుకునేదాన్ని. కానీ ఆయన పని చేసే విధానాన్ని, పనిపై ఆయనకున్న అంకితభావాన్ని కళ్లారా చూసి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమా తర్వాత యశ్ అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటారు. ఇటీవలే ఇందులో చిన్న సన్నివేశం చూశాను. నేను ఇప్పటి వరకూ అలాంటి విజువల్స్ ఏ సినిమాలోనూ చూడలేదు. ఆ సన్నివేశాలు అభిమానులకు కచ్చితంగా నచ్చుతాయని హ్యూమా అన్నారు. ఆగస్టు 26న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో యశ్ రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారు. పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ముస్తాబైన ఈ సినిమాని గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించారు. కియార, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# కల్యాణం కమనీయం



ఖాన్ దురాని, సాహితి ఆవంచ జంటగా రవి లోకిరెడ్డి తెరకెక్కిస్తోన్న చిత్రం 'కళ్యాణం కమనీయం జీవితం'. పైలా ప్రసాద్‌రావు, కిశోర్ గుండాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్వరలోనే రాజవంశీ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ విడుదల చేశారు. ప్రేమ, పెళ్లితో ముడిపెడుతూ ఆద్యంతం ఉత్కంఠని రేకెత్తించేలా ఈ చిత్రాన్ని దర్శకుడు తెరకెక్కించారు, తప్పకుండా ప్రేక్షకుల్ని మెప్పిస్తుందన్నారు నిర్మాతలు.

# నాగబంధంలో అద్భుతమైన పాత్ర నాది

**నటి నభా నటేశ్ ఆసక్తిక విషయాలు వెల్లడి**

నేను నటించిన ఓ అరుదైన సినిమా 'నాగబంధం'. ఇందులో పార్వతి అనే వేద విద్యార్థిని పాత్రలో నేను కనిపిస్తా. తన కుటుంబం కోసం, ప్రేమ కోసం ఎంతవరకైనా పోరాడే ఆ పాత్ర కథకు కీలకం. ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి గురిచేసే ఆ పాత్ర చుట్టూనే కథ తిరుగుతుంది. ఇలాంటి పాత్రలు మళ్లీ మళ్లీ చేయాలనుకున్నా వచ్చేవి కాదు. దర్శకుడు అభిషేక్ నామా ఈ కథ చెప్పిన తీరు, ఆయన విజన్ వినగానే నేను ఇందులో భాగం కావాలని నిర్ణయించుకున్నా. ఈ సినిమాని థియేటర్లలో చూసేందుకు ప్రేక్షకుల్లాగే నేనూ ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నానని నటి నభా నటేశ్ అన్నారు. ప్రేక్షకులు చూసి ఆశ్చర్యపోయేలా, నటిగా నేనెంతో గర్వపడేలా చేసే పాత్రనే 'నాగబంధం'లో చేశానని కథానాయిక నభానటేశ్ తెలిపారు. 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఈమె అవకాశాల్ని సొంతం చేసుకుంటూ తెరపై మెరుస్తోంది. ఇటీవల 'నాగబంధం'లో ఓ కథానాయికగా నటించింది. విరాట్‌కర్ణ కథానాయకుడిగా... అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 3న ప్రేక్షకుల ముందుకొస్తోంది. తాను పోషించిన పార్వతి పాత్ర కోసం సిద్ధం కావడానికి రోజూ రెండు గంటలు సమయం పట్టేది. ప్రతి కాస్ట్యూమ్ విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకోవల్సి వచ్చేది. నమోరే... పాటతోపాటు మరో జానపద గీతం కూడా చేశా. ఈ రెండు పాటలు విజువల్‌గా చాలా ఘనంగా ఉంటాయి. ఐదువేల మంది డ్యాన్సర్లతో నమోరే.. పాటని తెరకెక్కించిన విధానం, తెరపైన ఆ పాట సాగే విధానం చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అలాంటి పాటలో నటించడం ఓ నటిగా నాకూ చాలా కొత్త అనుభవం. ఈ సినిమా కోసం దాదాపు 10 సెట్స్ నిర్మించారు. అనంత పద్మనాభ స్వామి ఆలయ సెట్ నిజమైన ఆలయాన్ని తలపిస్తుంది. అక్కడ చిత్రీకరణ జరిగినన్ని రోజులూ మేమంతా నియమాలతో పనిచేశాం. పూర్తిగా శాకాహారమే తిన్నాం. రోజూ పూజ తర్వాతే అక్కడ చిత్రీకరణ మొదలయ్యేది. ఈ సినిమా నిర్మాణం, ప్రచారం నిర్మాతల అభిరుచికి అద్దం పడుతుందని నభా అన్నారు.



# 12 వ వార్డ్ లో ఇంటింటి సర్ సర్వే నిర్వహించిన బీఎల్ఓ, బీఎల్ఏలు.




జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్..

ఆమనగల్ మున్సిపాలిటీ లోని 12వ వార్డు శాంతి నగర్ లో మంగళవారం బూత్ నెంబర్ (189) పరిధిలో కో ఆప్షన్ సభ్యుడు చుక్కా అల్లాజీ గౌడ్. బీఎల్ఓ నాగమణి. బీఎల్ఏ నాగిళ్ళ సందీప్. ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా వివరాల పరిశీలన, అర్హులైన ఓటర్ల వివరాల సేకరణ, అవసరమైన మార్పులు చేర్పులపై శాంతి నగర్ వార్డ్ ప్రజలతో మాట్లాడారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, వార్డు ప్రజలకు అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో దావా నందు , వెంకటేష్, నరేష్, మల్లేష్ ఇంద్రావతి,సంతోష,మేఘమాల, తదితరులు పాల్గొన్నారు.

# ఊర కుక్కల దాడిలో దుప్పి మృతి

జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కండ్లే శ్రవణ్ కుమార్ జూన్ 30

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని తపాలాపూర్ బీట్ లో గల నర్సరీ గేటు వద్ద ఉదయం 6:30 గంటల సమయంలో ఊర కుక్కలు దుప్పిని తరుముకుంటూ వచ్చి గాయపరచడంతో దుప్పి మృతి చెందడం జరిగిందని అటవీ శాఖ బేస్ క్యాంప్ సిబ్బంది తెలిపారు ఇదిలా ఉంటే కవ్వాల అభయారణ్యంలో అటవీ శాఖ వారు కోట్ల రూపాయలు ఖర్చు చేసి అటవీ జంతువులను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటూ ఉంటే ఇక్కడ ఉన్న అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని జన్నారం మండల ప్రజలు అంటున్నారు ఇకనుండి అయినా ఊర కుక్కల దాడిలో ఇలాంటి సంఘటనలు జరగకుండా అటవీశాఖ




అధికారులు మరియు ఉన్నతాధికారులు స్పందించి వాటిని కాపాడాలని లేదంటే రాబోయే రోజులలో జంతువులు కనుమరుగైపోతాయని జన్నారం మండల ప్రజలు అటవీశాఖ ఉన్నతాధికారులను కోరారు

# నేడు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన చిల్లకూరు మండలంలోని పున్నపు వారి పాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ.

నెల్లూరు, జూన్ 30, జన సముద్రం జిల్లా ప్రతినిధి

నెల్లూరు జిల్లా యన్.టి.ఆర్ భరోసా సామాజిక పెన్షన్ ల పంపిణీ కార్యక్రమము , జులై 1 వ తేదిన పించను పంపిణి జరుగునని, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చిల్లకూరు మండలములోని పున్నపువారిపాలెం గ్రామములో పాల్గొంటారని శ్రీయుత జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలియచేసారు. ఉదయం 6.30 గంటల నుండి పించన్ల పంపిణి యాప్ అందుబాటులో వుంటుంది అని, జిల్లాలో మొత్తం2,86,663 పింఛనుదారులకు రు.126,24,39, 500 లను, ప్రతి పింఛనుదారుని ఇంటివద్దనే పింఛను పంపిణి చేయబడును అని ఇందుకు గాను 13265 క్లస్టర్ లలో 6593 మంది సిబ్బందిని సచివాలయ వారీగా విధులు నిర్వహించు విధముగా,అన్నీ ఏర్పాటులను చేయడమైనదని వి.నాగరాజకుమారి, ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు తెలియచేసారు.

# యువత ఉపాధే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

## - టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి







జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 30;

యువతకు 20 లక్షల ఉద్యోగాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, కృష్ణవేణి విద్యాసంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ూ౦= డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..

ఆంధ్రప్రదేశ్ ను పటిష్టమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రిలోకేష్ అహర్నిశలు పాటుపడుతున్నారని చెప్పుకొచ్చారు. రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చి, యువత ఉపాధికి పెద్దపీట వేస్తున్నారని వివరించారు. ఎమ్మెల్యే జూలకంటి సారధ్యంలో మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని తెలిపారు. మల్టీ నేషనల్ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, నియోజకవర్గ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మంచి ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి తమ్మాజీరావు, ప్లేస్మెంట్ అధికారి రామాంజనేయులు, రవీంద్ర నాయక్, కళాశాల ప్రిన్సిపల్ యనమదల వెంకటరామయ్య, టిడిపి సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు, పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్, శశిధర్ రెడ్డి, మద్దిగపు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధరను కల్పించాలి.

నెల్లూరు, జూన్ , జనసముద్రం జిల్లా ప్రతినిధి

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న ధర్నా లో గూడూరు సీపీఐ పట్టణ కన్వీనర్ యాదాల సునీల్ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు , నిమ్మ రైతుల ను ప్రభుత్వమే ఆదుకోవాలి అని అదేవిధంగా గిట్టుబాటు ధరను కల్పించాలని పేర్కొన్నారు.రైతులకు రుణ మాఫీ ను చేయాలని , కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు .రైతుల పై కూటమి ప్రభుత్వం భారాలు మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పోలీసులకు , సీపీఐ నాయకుల మధ్య తోపులాట జరిగిందన్నారు.



గిట్టు బాటు ధరలు కల్పించే లా కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

# సకాలంలో రేషన్ షాపులకు అందని నిత్యావసరాలు

- నిలిచిన వృద్ధుల డోర్ డెలివరి
- నరసాపురం ఎంఎల్ఎస్ పాయింట్లో జరుగుతున్న అలసత్వం
- అవకతవకలపై పర్యవేక్షణ కరువు

నరసాపురం జూన్ 30 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

ప్రతీ నెలా 25వ తేది నాటికి రేషన్ దుకాణాలకు సరఫరా చేయాల్సిన నిత్యావసరాలు సకాలంలో సరఫరా కావడం లేదు. ఎంఎల్ఎస్ పాయింట్( గోడౌన్)లో సిబ్బంది అలసత్వం, సరఫరా చేసే కాంట్రాక్టర్ వైఖరితో ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం, పంచదార రేషన్ దుకాణాలుకు చెరడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన నిబందన ప్రకారం ముందస్తు నెలకు సంబందించి ప్రతీ నెలా 26వ తేది నుండి ఆయా రేషన్ దుకాణాల పరిధిలో ప్రభుత్వం సూచించిన వృద్దులు, దివ్యాంగులకు ఇంటింటికి వెళ్ళి డీలర్ నిత్యావసరాలు అందించాల్సి ఉంది. రేషన్ దుకాణాలకే బియ్యం, పంచదార స్టాక్ చేరకపోవడంతో కొందరు డీలర్లు డోర్ డెలివరి చేయలేని పరిస్థితి తలెత్తింది. రేషన్ దుకాణాలకు సరఫరా అయ్యే బియ్యం తూకం వేయకుండా ఇష్టానుసారంగా సరఫరా చేస్తున్నారు. దీంతో బియ్యం భారీగా తరుగురావడంతో ప్రశ్నించిన డీలర్లుకు నరసాపురం ఎంఎల్ఎస్ పాయిం చేస్తున్నారు. దీంతో బియ్యం భారీగా తరుగురావడంతో ప్రశ్నించిన డీలర్లుకు నరసాపురం ఎంఎల్ఎస్ పాయింట్లో కష్టాలు ఎదురుకాక తప్పడం లేదు అని కొందరు డీలర్లు వాపోతున్నారు. డీలర్ మేము తూకం వేయించుకుని లోడు చేయించుకుంటామని గోడౌన్కు వెళ్ళిన డీలర్లుకు ఇప్పుడు మీకు లారీ పెట్టడం లేదు. మద్యాహ్నం రండి, రేపు రండి అంటూ గోడౌన్ సిబ్బంది డీలర్లును తిప్పుకుంటున్నారు. నెలకు 5 నుండి 7 వేలు ఆదాయం వచ్చే డీలర్లు వ్యవస్థకు అలవాటు పడి పని చేస్తుంటే తరుగులు వస్తుండటం షాపుల నిర్వహణ మరింత భారంగా మారిందని,

ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు లేకపోవడం, ఎప్పటి నుండో వ్యవస్థను నమ్ముకుని పని చేసిన తమకు పెద్ద వయస్సు రావడం తో ఆరోగ్య సమస్యలు తలెత్తి ఉన్న అవకాశం చేజార్చుకోలేక షాపులు నిర్వహించాలా వద్దా అనే సందిగ్ధంలో డీలర్లు ఉన్నారు. మొగల్తూరు మండలంలో ప్రతీ నెలా సకాలంలో రేషన్ దుకాణాలకు సరుకులు రాకపోవడంతో డోర్ డెలివరి చేయలేని పరిస్థితి ఏర్పడిందని సమస్యపై సంబందిత అధికారులు దృష్టి కేంద్రీకరించాలని డీలర్లు వేడుకుంటున్నారు.

# సూరారంలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పరిశీలించిన మంత్రి

## ప్రతి అర్హత కలిగిన ఓటర్ని నమోదు చేయాలి: పొన్నం ప్రభాకర్

ఎల్కతుర్తి జూన్ 30,(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మంగళవారం మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో సమావేశమైన మంత్రి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు ఆదేశించారు.ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా ప్రతి వివరాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు.

అనంతరం గ్రామ సర్పంచ్తో పాటు స్థానిక ప్రజలతో సమావేశమైన మంత్రి, సూరారం గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.గ్రామంలో తాగునీరు, రహదారులు, మౌలికసదుపాయాలు,వ్యవసాయానికిసంబంధించిన సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని ప్రాధాన్యత ఆధారంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల సమస్యలను తెలుసుకోవడం





ప్రభుత్వ బాధ్యత అని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాదరావు, ఎంపీఓ రవీందర్, మండల వ్యవసాయ అధికారి రాజ్కుమార్, మండల సంబంధిత అధికారులు, సూరారం గ్రామ సర్పంచ్ నీల కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, మాజీ యూత్ అధ్యక్షుడు హింగే శ్రీకాంత్, డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్, శనగరపు వెంకటేష్, అంబాల స్వామి, పులి కృష్ణ, సర్పంచులు శ్రీకాంత్ రెడ్డి, పుల్లూరి శ్రీధర్ రావు, రవీందర్ గౌడ్, గూటం జోజి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఈర భీమ్రాజ్, మంద సుమన్, అంబాల రమేష్, ఠాకూర్ రామ్ సింగ్, బుసరి వినయ్, బొంకూరి క్రాంతికుమార్, అడ్డూరి అనిల్, నవీన్, ప్రశాంత్, కుడుతాడి రమేష్, అంబీర్ చందర్, సుకినే గోపాల్ రావు, సింగిల్ విండో డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు భరోసాగా..ఉద్యోగ సాధనకు దిక్సూచిగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.


జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

మంగళవారం తలకొండపల్లి పట్టణ కేంద్రంలో గత 70 రోజులుగా నిర్విరామంగా కొనసాగిన ఉచిత పోలీస్ SI & కానిస్టేబుల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి..

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు & టాస్క్. సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ముఖ్య అతిథిగా హాజరయ్యారు,

ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులను అభినందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.. రాబోయే పోలీస్ నియామక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు, శిక్షణతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసమే విజయానికి పునాదులని పేర్కొంటూ, ప్రతి అభ్యర్థి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు,

ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదని, ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే బాధ్యతతో పాటు సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని అన్నారు,పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన చదువు, శారీరక



దృఢత్వం, సమయపాలన, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని తెలిపారు,అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా, ప్రతి ప్రయత్నాన్ని విజయానికి మార్గంగా మలుచుకోవాలని యువతకు సూచించారు,

గత 70 రోజులుగా శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా సద్వినియోగం చేసుకున్న అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించి,ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలు వారి ఉద్యోగ సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు,

అలాగే భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో "స్కిల్ ఫ్యాక్టరీ" ద్వారా AI, IT, భాషా నైపుణ్యాలు, ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, కల్వకుర్తి నియోజకవర్గ యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. "ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగి" అనే లక్ష్యంతో తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు,

ఈ కార్యక్రమంలో.. అధ్యాపకులు విశ్వనాథ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్, లతో పాటు శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలి.:- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు, జూన్ 30, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా మంగళవారం నగరంలోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో గల ఈవీఎం గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన మూడు గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు ఈవీఎం గోడౌన్ల వద్ద అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

గోదాములలో భద్రపరిచిన ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, సీల్స్, స్ట్రాంగ్ రూమ్ భద్రతతో పాటు గోదాము అంతర్గత పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.





ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు తీరుపై రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలను జిల్లా కలెక్టర్ కు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె విజయ్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు రసూల్, శ్రీనివాస్, పి కోటేశ్వర్ రెడ్డి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# అధికారుల హెచ్చరికలను లెక్కచేయని పంటు యాజమాన్యం దినదిన గండంగా పంటు ప్రయాణం






**నరసాపురం జూన్ 30 జనసముద్రం**

మూడు రోజుల క్రితం పత్రికలో వెలువడిన కథనం తర్వాత అధికారులు మాధవాయపాలెం నరసాపురం వద్ద ఉన్న పంటి (పెర్రి) మరియు అక్కడ జరుగుతున్న పనులు జాగ్రత్తలు నియమ నిబంధనలపై ఉన్నత అధికారులు సేఫ్టీ జాకెట్ల కొరకు నిబంధనలు పాటించాలని అధికారులు సూచించిన నరసాపురం మాధవయ్య పాలెం వద్ద ఉన్న పంటు వద్ద నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది. పంటులో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడంతో పాటు తగిన భద్రతా చర్యలు లేకపోవడం వల్ల ప్రతి రోజు ప్రమాద భయం నెలకొంటోంది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు పలుమార్లు సూచనలు చేసినప్పటికీ పంటు యాజమాన్యం వాటిని అమలు చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా లైఫ్ జాకెట్లు, భద్రతా పరికరాలు, ప్రయాణికుల పరిమితి వంటి నిబంధనలు సక్రమంగా పాటించడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుని భద్రతా నిబంధనలు అమలు చేయించాలని, లేదంటే ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కాలే సత్యం కు ఆర్థిక సహాయం అందజేసిన మండవ చారిటబుల్ ట్రస్ట్



**జనసముద్రం న్యూస్,జూన్ 30**
**కారంపూడి : పల్నాడు జిల్లా ప్రతినిధి**

మండల కేంద్రమైన కారంపూడి ఎస్సీ కాలనీలోని కాలే సత్యం పుట్టుకతో అంగవైకల్యంతో బాధపడుతుండేవాడు, సత్యం మంచి చెడులు అమ్మమ్మ, తాతయ్య చూసుకుంటూ జీవనం సాగించేవారు.
కాలక్రమమైన కుటుంబం ముందుకు సాగడం కష్టంగా మారిన తరుణంలో వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులు గమనించిన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం విషయాన్ని మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవికి తెలియజేయగా అయిన వెంటనే కారంపూడి చేరుకొని కాలే సత్యం కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ అవసరాలకు ఆర్థిక సహాయంగా 10వేల రూపాయలను అందజేశారు. తగినంతరం ఆయన మాట్లాడుతూ అంగవైకల్యంతో బాధపడే వారిని ఇంటికి మాత్రమే పరిమితం చేయకుండా ఇంటి బయట చుట్టూ ఉన్న మనుషులతో నవ్వుకుంటూ పలకరిస్తే వారి బాధను మరచి సంతోషంగా ఉంటారని తెలియజేశారు. అలాగే మండవ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి పదిమందికి సహాయం చేయడం తనకు దక్కిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను హత్య చేసిన భార్య

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 30:-**

అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని ప్రియుడుతో కలిసి భర్తను భార్యే హత్యచేసిన అమానవీయ ఘటన మదనపల్లిలో మంగళవారం వెలుగు చూసింది. హత్య కేసులో నిందితుల అరెస్టు వివరాలను జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి మీడియాకు వెల్లడించారు. మండలంలోని నారమాకుల తండాకు చెందిన బుక్య చిన్న బుడ్డన్ననాయక్(36) భార్య రమీల(30) అదే ఊరికి చెందిన రెడ్డప్ప నాయక్(40) తో అక్రమ సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయమై భర్త భార్యను ఇటీవల మందలించడంతో ఈ నెల18న రాత్రి



రుబ్బు రాయితో రమీల ఇంట్లో నిద్రపోతున్న భర్తను తలపై మోది హత్య చేసింది.

# అనారోగ్యంతో బాధపడుతున్న సాగర్ కి 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేసిన మండవ చారిటబుల్ ట్రస్ట్



**జనసముద్రం న్యూస్, జూన్ 30**
**కారంపూడి : పల్నాడు జిల్లా ప్రతినిధి**

కారంపూడి మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన పరుచూరి సాగర్ వ్యవసాయం చేసుకుంటూ ట్రాక్టర్ డ్రైవర్ గా కుటుంబాన్ని పోషించుకునే వాడు, కొంతకాలం క్రితం అనారోగ్య కారణంగా షుగర్ రావడం వల్ల తన రెండు కాళ్ళను డాక్టర్లు తొలగించడంతో తన కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారింది. అదే సమయంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం సాగర్ కుటుంబ పరిస్థితి గమనించి వెంటనే మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవికి సమాచారం తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి తన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందంతో కలసి ఒప్పిచర్ల గ్రామం చేరుకొని సాగర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని సాగర్ నీ పరామర్శించి 10వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. అలాగే మండవ రవి మాట్లాడుతూ ఆరోగ్యం బాగాలేదని దిగులు చెంది మనసు పాడు చేసుకోవద్దనిపరిస్థితులువాటిఅంత టైం సర్దుకుంటాయని ఏమైనా ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తితే మండవ చారిటబుల్ ట్రస్ట్ తమ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోవిందుడి సేవలో జూలకంటి గౌతమ్ రెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, జూన్ 30;**





వెల్దుర్తి మండలంలోని మిట్టమీదపల్లె గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీ శ్రీనివాస స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.
ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు గౌతమ్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, కుర్రి శివారెడ్డి,హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సర్వం సిద్ధం. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా







**నెల్లూరు, జూన్ 30, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారంచిల్లకూరుమండలం, పొన్నపరవారిపాలెం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు.
జులై1నరాష్ట్రముఖ్యమంత్రిగూడూరు నియోజకవర్గం, పొన్న పరివారి పాలెం లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా రానున్న సందర్భంగా, మంగళవారం చిల్లకూరు మండలం, పున్నపువారిపాలెంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్,జేసి మొగిలి వెంకటేశ్వర్లులతో కలసి ఏర్పాట్లపై కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించి పలు సూచనలు చేశారు.
**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.**
ముఖ్యమంత్రిపర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
హెలిప్యాడ్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నూతన పరిశ్రమలు రానున్నాయని తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల వారిని ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే అవకాశం ఉందని సుమారు 5000 నుంచి 7000 దాకా హాజరు కానున్నారని ఆయన తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో అధిక సంఖ్యలో పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి ఫర్నిచర్ మరియు కృష్ణపట్నం పోర్టు సిటీ తదితరములపై ముఖ్యమంత్రి రివ్యూ చేయనున్నారని, అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నివేదికలు గౌరవ ముఖ్యమంత్రి కి సమర్పించనున్నామని ఆయన తెలిపారు
ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో అరుణ కుమారి, ఆత్మకూరు ఆర్డీవో పావని, మెప్మా పిడీ, కిరణ్ కుమార్, డిపివో వసుమతి, తెలుగు గంగ ప్రత్యేక అధికారులు వంశీకృష్ణ,కేశవర్ధన్ రెడ్డి , అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి ఒకే ఒక్క ఫోన్ స్పందించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

- **సార్ మధ్యాహ్నం నుంచి వేచి ఉన్నాం, ఒక్క బస్సు రాలేదు ప్రయాణికుడి ఆవేదన**
- **వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి**
- **నంద్యాలకు 10 గంటలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు**



**నెల్లూరు, జూన్ 30, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఓ సామాన్య వ్యక్తి అహ్మద్ ఆసిఫ్ చేసిన ఒకే ఒక్క ఫోన్ కాల్ కు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెంటనే స్పందించారు. ఆ ప్రయాణికుడి వివరాలు కనుక్కొని సమస్య అడిగి తెలుసుకున్నారు.వెంటనే వారు స్వగ్రామమైన వ నంద్యాలకు బస్సును ఏర్పాటు చేశారు ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.
నెల్లూరుకు రొట్టెల పండగకు వచ్చిన ఒక భక్తుడు ఆర్టీసీ బస్టాండ్ చేరుకొని తన స్వస్థలం నంద్యాలకు వెళ్లేందుకు మధ్యాహ్నం మూడు గంటల నుంచి వేచి ఉన్న కనీసం ఒక్క బస్సు కూడా రాలేదు. రాత్రి 7 గంటలకు కూడా ఒక్క బస్సు కూడా లేకపోవడంతో టెన్షన్ వాతావరణం వారిలో పెరిగిపోయింది. చిన్నారులు వృద్ధులు కూడా నంద్యాలకు వెళ్లేందుకు గంటల తరబడి వేచి ఉన్నారు. ఆ ప్రయాణికులతో పాటు అనేకమంది నంద్యాలకు వెళ్లేందుకు పడుతున్న ఇబ్బందులను ఆయన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఫోన్ చేసి వివరించారు సార్ మీరు తప్ప మా ఫోన్లు తీసి స్పందించేవారు లేరు. మాతోపాటు ఎంతోమంది నంద్యాలకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్నాం. కానీ బస్సులు మాత్రం రావడం లేదు స్పందించి మాకు న్యాయం చేయాలని ఆ సామాన్య వ్యక్తి అహ్మద్ ఆసిఫ్ కోరడంతో వెంటనే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే స్పందించారు.
నెల్లూరు ఆర్టీసీ ఆర్ఎం తో నేరుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడి ప్రత్యేకంగా ఈరోజు రాత్రి 10 గంటలకు నంద్యాలకు వెళ్లేందుకు బస్సును ఏర్పాటు చేశారు. సుమారు 100 మంది ప్రయాణికులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డికి తమ ధన్యవాదాలు తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కృషితో తమ స్వగ్రామాలకు వెళుతున్నామని, ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలని వారు ప్రశంసిస్తున్నారు.

# పెరవలి లో సర్ కార్యక్రమంలో పాల్గొన్న పరిశీలికులు మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్







**పెరవలి జూన్ 30 జనసముద్రం**

నిడదవోలు నియోజకవర్గం లోని పెరవలి గ్రామంలోని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి మరియు స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు నాయకత్వంలో సర్ ఓటర్ వెరిఫికేషన్ లో భాగంగా నిడదవోలు పరిశీలికులు మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ. రవీంద్రనాథ్ ఠాగూర్ పాల్గొని ప్రజలకు సర్ ప్రోగ్రాం గురుంచి అవగాహన కల్పిస్తూ బి. యల్. ఓ మీకు ఇచ్చిన రెమ్యూనరేషన్ ఫారమ్ లను వివరాలు బి. యల్. ఏ బాధ్యత తీసుకొని పార్టీ క్యాడర్ సహాయం తీసుకొని రెమ్యూనరేషన్ ఫారమ్ ఫిల్ చేయించుకొని బి. యల్. ఓ లకు అందించి ఓటరుగా నమోదు చేసుకొనే బాధ్యత తీసుకోవాలని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరి ఓటు భద్రత ఉండేలాగ చూసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ బూత్ కన్వీనర్ లకు 173,174,175,176 లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం అధ్యక్షులు అతికాల. రామకృష్ణమ్మ (శ్రీను), మాజీ మండలం అధ్యక్షులు సలాది. కృష్ణమూర్తి, గ్రామం అధ్యక్షులు మురళీకృష్ణ, బి. యల్. ఏ లు . కాకిలేటి. నరేష్, బండి. హరిబాబు, రాపాక. మోక్షనందం, బొడ్డు. రామాంజనేయులు, నరసాపురం అర్బన్ బ్యాంకు డైరెక్టర్ నాట్ర. నరేష్ కుమార్, నరసాపురం పట్టణ బి. సి. సెల్ అధ్యక్షులు కొప్పాడి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి జూనియర్ కళాశాల్లో మెగా జాబ్ డ్రైవ్ 68 మందికి నియామకం

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూన్ 30.**






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆదేశానుసారం పట్టణాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాల శ్రేణిలో భాగంగా ఈ రోజు క్రిష్ణవేణి జూనియర్ కళాశాల, మాచర్లలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించబడింది. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ. తమ్మాజి రావు తెలిపిన వివరాల ప్రకారం ఈ జాబ్ డ్రైవ్‌లో 20 కంపెనీలు హాజరై 187 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వీరిలో 68 మందిని రంగంలో ఎంపిక చేసినట్టు తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులైన జూలకంటి గౌతంరెడ్డి విచ్చేసి పాల్గొన్నారు. గౌతంరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ మాచర్లలో మెగా జాబ్ డ్రైవ్‌ను నిర్వహించడం ఎంతో సంతోషకరమని, ఉద్యోగం పొందిన ప్రతి యువకుడు/యువత తమ ఉద్యోగాన్ని తక్కువ శాలరీకి పరిమితం చేసుకోకూడదని, జీతం మాత్రమే కోసం కాకుండా సొంత జీవిత వ్యవస్థ కోసం నిలబడే విధంగా ఉద్యోగంపై కష్టపడాలని సూచించారు. అలాగే ఒక కంపెనీలో చేరిన తర్వాత తమ నైపుణ్యాలను పెంపొందించి ఇంకొక అవకాశం వస్తే మంచి విధంగా ప్రగతిని సాధించగలరుగానీ, నియామక పత్రాలు పొందిన వారికి అభినందనలు తెలిపారు.
జాబ్ డ్రైవ్‌లో ఎస్.వి.ఆర్. డిగ్రీ కళాశాల మరియు క్రిష్ణవేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై. వెంకట రామయ్య, ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మాచర్ల టౌన్ ప్రెసిడెంట్ కే దుర్గారావు, స్కిల్ డెవలప్మెంట్ అదనపు జిల్లా అధికారి వి. సిహెచ్. రామాంజనేయులు, జిల్లా కార్పొరేట్ రిలేషన్ ఆఫీసర్ ఆర్. కిరణ్ నాయక్, జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి యం. రవీంద్ర నాయక్, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా సిబ్బంది, కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
ఇ. తమ్మాజి రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఈ సందర్భంగా ప్రక్కన ఉన్న యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కొనసాగుతున్న తమ ప్రయత్నాలను మంచిగా చూపించిందని అన్నారు.

## బీచ్లోలో ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నాం.
## నరసాపురం రూరల్ సిఐ ఎం నాగరాజు



**మొగల్తూరు జూన్ 30 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఏకైక బీచ్లు అయిన కెపిపాలెం, పేరుపాలెం బీచ్లో ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నరసాపురం రూరల్ సిఐ ఎం నాగరాజు తెలిపారు. ఇటీవల రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన ఆయన మంగళవారం మొగల్తూరు పోలీస్ స్టేషన్ను సందర్శించారు.
ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఆదివారం ఒకే రోజు ఇద్దరు యువకులు మృత్యువాతకు గురికావడం చాలా బాధాకరం అన్నారు. బీచ్లల్లో ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టేందుకు ఇప్పటికే సిద్ధం చేసిన ప్రణాళికలు అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్తీక మాసంలో నెల రోజుల పాటు బీచ్ వద్ద తీసుకుంటున్న జాగర్తలవలే తీరం నుండి 100 మీటర్లు లోపులోనే దాటి వెళ్ళకుండా పర్యటకులకు అవగాహన కల్పించడం, వాటిని అతిక్రమిం చిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. 216 జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరగకుం డా నివారించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణకు తమ సిబ్బంది తగు చర్యలు తీసుకుంటున్నారని చట్టాన్ని అతిక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల మొగల్తూరులో మృతి చెందిన వడ్డీవ్యాపారిపై వచ్చిన ఫిర్యాదులు స్వీకరించామని వాటిపై కేసు నమోదు. చేశామని వాటిపై విచారణ జరుగుతోందని బాదితులకు తగు న్యాయం చేస్తామన్నారు. ఆయన వెంట ఎస్ఐ జి.వాసు సిబ్బంది ఉన్నారు.

## కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి కుందుర్పమ్మ దేవత





**- అమ్మవారికి జోతుల ప్రదక్షిణ.**
**- నెల జాతర వేడుకలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగాయి.**

**కుందుర్పి, జూన్ 30, (జనసముద్రం) న్యూస్ :**

మండల కేంద్రంలోని కుందుర్పమ్మ ఆలయంలో మంగళవారం పూజారి జస్వంత్ ఆధ్వర్యంలో విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు, ఆకు పూజ, కుంకుమర్చన నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను, దీపారాధన చేపట్టారు.
కోరిన కోర్కెల తీర్చే కొంగు బంగారంగా విరిజల్లుతున్న అమ్మవారికి వివిధ గ్రామాల నుంచి వచ్చి తరలివచ్చి అమ్మవారి చుట్టూ మూడు సార్లు జ్యోతుల ప్రదక్షణ చేశారు.
అమ్మవారికి పుష్పాలంకరణ, వెండి ఆభరణాలతో, సుందరంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తాదులు అమ్మవారిని కోరుతూ మా ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు చల్లగా, ఉండాలని మరియు విద్య, బుద్ధి, దన ధాన్యం కల్పించాలని అమ్మవారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాయిలపాటి వెంకటరమణ బౌతిక కాయానికి నివాళులు అర్పించిన రెడ్డెయ్య,యాదవ్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 30**

రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం బండపల్లి కీ చెందిన వాయిల పాటి వెంకటరమణ అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలిసి వారి స్వగృహం వెళ్లి బౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి, గురుమూర్తి, వెంకటరమణ,రామ నరసింహులు, జొన్న శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## 36 ఏళ్ల ఉపాధ్యాయ సేవలకు వీడ్కోలు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సాత నాగరాజు పదవీ విరమణ

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది జూన్ 30**



అల్లూరి జిల్లా నాతవరం మండలం ఎంబీ పట్నం మోడల్ ప్రైమరీ స్కూల్లో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్గా విధులు నిర్వహించిన సాత నాగరాజు మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అధికారులు, గ్రామస్థులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి సేవలను కొనియాడారు.
1990 ఫిబ్రవరి 26న గోలుగొండ మండలం విప్పలపాలెం ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన సాత నాగరాజు, కొయ్యూరు, రోలుగుంట, నాతవరం మండలాల్లోని మొత్తం ఎనిమిది పాఠశాలల్లో 36 సంవత్సరాల 4 నెలల 4 రోజులపాటు విశిష్ట సేవలు అందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి కృషి చేసి మంచి ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారు.ఆయన ఉత్తమ సేవలకు గుర్తింపుగా 2017లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, 2025లో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు.
పదవీ విరమణ సందర్భంగా పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఆయనను ఘనంగా సన్మానించి, విశ్రాంత జీవితంలో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

## వీఆర్వో పుట్టా జై కుమార్ సేవలు అభినందనీయం తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు



**నెల్లూరు, జూన్ 30, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

బుచ్చి రెడ్డిపాలెం పట్టణం పెద్దోడికి చెందిన వీఆర్వో పుట్టా. జయ కుమార్ సేవలు అభినందనీయమని బుచ్చిరెడ్డిపాలెం తాసిల్దార్ అం బట్టి వెంకటేశ్వర్లు రెవెన్యూ సిబ్బంది.మరియు బుచ్చిఒకటో నంబర్ సచివాలయ సిబ్బంది కొనియాడారు. మంగళవారం ఆయన పదవీ విరమణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపి ఆయన.శేష జీవితం సజావుగా సాగాలని వారు కోరారు.ఆయన పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు వివిధ సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో డిటి. మల్లికార్జున, ఆర్ఐ.శాంతి ప్రియ , వీఆర్వోలు వీఆర్ఏలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గి నూతన ఎస్ఐ ను ఘనంగా సత్కరించిన డాక్టర్ కుక్కమూడి ప్రసాద్





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి, జూన్ 30:**

ఇటీవల దుర్గి పోలీస్ స్టేషన్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.గోపాల్ ను మంగళవారం దుర్గి పోలీస్ స్టేషన్లో పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ శాలవాలతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. దుర్గి పోలీస్ స్టేషన్ కు యంగ్ డైనమిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బి.గోపాల్ బాధ్యతలు చేపట్టటం గర్వంగా ఉందని అన్నారు. దుర్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ప్రజలకు పోలీసులకు మధ్య స్నేహ పూర్వక సంబంధాలు ఉండే విధంగా చూడాలని, ఎస్సీ ఎస్టీలపై దాడులు, అత్యాచారాలు జరిగినప్పుడు రిపోర్ట్ ఇచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లోని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, గ్రామాలలోని ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు నివసించే ప్రాంతంలో యువత చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, వారు అసాంఘిక కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్నారని అందుచేత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటువంటి ప్రాంతాలలో చట్టాల పట్ల అవగాహన కలిగే విధంగా, యువతను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలని ప్రతినెల చివరి వారంలో గ్రామాల్లో నిర్వహించే పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమంలో పోలీస్ వారు హాజరయ్యే విధంగా చూడాలని సమస్యలను పరిష్కరించాలని ఆయనను కోరారు.
ఎస్సై గోపాల్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.
ఎస్సై గోపాల్ కు అభినందనలు తెలియజేసిన వారిలో సీనియర్ దళిత నాయకుడు ఆరుమళ్ళ ఇశ్రాయేలు కూడా ఉన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యం కావాలి. మదన్ మోహన, షఫీ నాయక్

**లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ జూన్ 30**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ మార్గదర్శకంలో రాష్ట్ర రవాణా, యోజనఏక్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి మండలం దపేపల్లి గ్రామంలో ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనుముల మదన్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతుందని, ప్రజాస్వాముకశీలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని , ప్రతి ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ఒకసారి సరి చూసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలని యనమల మదన్మోహన్ విజ్ఞప్తి చేశారు. టిడిపి శ్రేణులు కార్యకర్తలు గ్రామాల్లోని ప్రజలకుఓటు హక్కు నమోదు పక్రియపై అవగాహన కల్పించాలని ఎలాంటి అభ్యంతరాలు లేకుండ ఓటరు నమోదు పక్రియను పూర్తిచేయాలని బిఎల్వోలకు మరియు బూత్ ఇంచార్జ్ లకు, పార్టీ శ్రేణులకు తెలిపారు..
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, కృష్ణమోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మీనారాయణ, కేశవయ్య, బూత్ ఇంచార్జ్ బాలే పెద్దిరెడ్డియ్య యాదవ్,గ్రామ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి,తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య , మురళి రెడ్డి, ఓబులేసు, ఆనందు, ఓబులేసు,ఆదిరెడ్డి, దొడ్ల వెంకటేశు, నాగమణి, యోగంజుల రెడ్డి, కిరణ్,రమేష్,రామానుజన్ రెడ్డి కావలిఆంజనేయులుటిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





## ఎస్వీఆర్ డిగ్రీ & కృష్ణ వేణి జూనియర్ కళాశాల లో నిర్వహించిన మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ యువ నాయకులు గౌతమ్ రెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 30:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపిఎస్-ఎస్డీసి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ సందర్భంగా తమ్మాజి రావు మాట్లాడుతూ.. 30-06-2026 అనగా మంగళవారం మాచర్ల పట్టణంలోని క్రిష్ణవేణి జూనియర్ కళాశాల నందు మెగా జాబ్ డ్రైవ్ ను నిర్వహించడం జరిగింది.
ఈ జాబ్ డ్రైవ్ కు 20 కంపెనీలు హాజరు కాగా 187 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. అందులో 68 మంది ఉద్యోగాలకు ఏంపిక అయ్యారని తెలియజేశారు.
ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా స్థానిక మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు జూలకంటి గౌతంరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ వారు ఈ మెగా జాబ్ మేళా ను మాచర్ల లో నిర్వహించడంచాలాసంతోషకరంఅనితెలియజేశారు. ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరు చిన్న ఉద్యోగం అని, శాలరీ తక్కువ అని ఆగకుండా ప్రతి ఒక్కరూ జాబ్ వచ్చిన కంపెనీలో జాయిన్ అవ్వాలని జీతం కోసం కాకుండా, జీవితం కోసం కష్టపడాలని దాని ద్వారా మరో కంపెనీకి వెళ్లి వారి శాలరీతో పాటు వారి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలి అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నియామక పత్రాలు అందుకున్న యువతకు అభినందలు తెలుపుతూ వారిని మరెన్నో ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా ఉండాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాల & క్రిష్ణవేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట రామయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు సంభోజు వేణు, స్కిల్ డెవలప్మెంట్ అదనపుజిల్లాఅధికారివి.సి.హెచ్.రామాంజనేయులు, జిల్లా కార్పొరేట్ రిలేషన్ ఆఫీసర్ ఆర్.కిరణ్ నాయక్, జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి యం.రవీంద్ర నాయక్, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా సిబ్బంది, కంపెనీ హెచ్.ఆర్ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









## ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు అంబటి రామారావుకు ఘన పదవీ విరమణ సన్మానం

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది జూన్ 30**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో దీర్ఘకాలం ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ పొందిన అంబటి రామారావుకు మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై రామారావుని ధుశాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యారంగానికి అంబటి రామారావు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల తహసీల్దార్ ప్రసాద్,మాజీ జెడ్పీటీసీ సభ్యులు, టిడిపి నాయకులు గాడి శ్రీరామమూర్తి, ఎంపీపీ బడుగు రమేష్ తదితర ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు,స్థానిక నాయకులు పాల్గొని పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి శుభాకాంక్షలు తెలిపారు.



RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

# నేడు కూటమి విజయోత్సవ సభ

## కూటమి నాయకులు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

**మొగల్తూరు జూన్ 30 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు మొగల్తూరులో నియోజకవర్గ స్థాయి విజయోత్సవభారీబహిరంగసభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కూటమి పార్టీల నాయకులు స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ విజయోత్సవ సభకు కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు సైతం పాల్గొనే అవకాశం ఉండడంతో స్థానిక నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై నాయకులు ప్రసంగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
సభ విజయవంతం చేసేందుకు మొగల్తూరు మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు విస్తృత ఏర్పాట్లు చేశారు.
ఈవిజయోత్సవ సభకు నియోజకవర్గం నలుమూలల నుంచికార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉండటంతో మొగల్తూరు పట్టణంలో సందడి నెలకొంది.

# టీ ఎన్ నగర్ లో ఆయుర్వేద ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

**(జనసముద్రం),జూన్ 30(నాయక్):**

రాజుపాలెం మండలం టి ఎన్ నగర్లో పై అధికారుల శ్రీ డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు గారి ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కోట నెమలిపురి మరియు గణపవరం నందు ఆయుర్వేద ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలను



మండలంలోని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ మరియు డాక్టర్ కాంచన కోరుచున్నారు మరియు యోగా శిబిరాలు యోగా ఇన్స్ట్రక్టర్ల చేత యోగాను నేర్చుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియపరుస్తున్నారు అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు వైద్యము అందించబడును వృద్ధులు గర్భిణీ స్త్రీలు పిల్లలు సీజనల్ వ్యాధుల, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 3-4లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు.
తరచుగా నీరు తాగాలి, నిమ్మరసం, కొబ్బరి నీరు, సబ్జనీరు రాగి జావా సంకటి మజ్జిగ మరియు ఒక గ్లాస్ నీటిలో నిమ్మకాయ రసం చిటికెడు ఉప్పు కొంచెం కండ చక్కెర కలుపుకొని త్రాగవలెను వారందరికీ వైద్య శిబిరం నిర్వహించే ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో జాన్ సైదా వెంకటేశ్వర్లు మార్తమ్మ సుబ్బారావుగ్రామస్తులు మొదలగు వారు పాల్గొన్నారు

# నేడు జరుగనున్న ఎస్వీఆర్ డిగ్రీ & కృష్ణ వేణి జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 29;**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాను ఈ నెల ది:30-06-2026 (మంగళవారం) వ తేదిన ఉ. 09.గం//లకు కృష్ణవేణి జూనియర్ కళాశాల, మాచర్ల, పల్నాడు జిల్లా, నందు మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ జాబ్ మేళా యొక్క గోడ పత్రికను మాచర్ల నియోజకవర్గ శాసనసభసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వారి కార్యాలయం నందు ఆవిష్కరించారు.

**ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ..**

మాచర్ల నియోజకవర్గ మరియు పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సుమారు 20 కంపెనీలు పాల్గొంటున్నాయి. టీం కంప్యూటర్స్, మెడ్ ప్లస్,హీరో మోటార్ వర్క్స్, టాటా ఎలక్ట్రానిక్స్, ఎన్.ఎస్.ఇన్స్ట్రుమెంట్స్,అపోలో టైర్స్, యమహా ఇండియా ప్రైవేట్ లెమిటెడ్



మరియు హెటిరో డ్రగ్స్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేశారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 15,000 నుండి 35,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి & ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వై.వెంకట్రామయ్య, పల్నాడు జిల్లా ఉపాధి కల్పన అధికారి యం.రవీంద్ర, కిరణ్ మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటియఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసీ, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-35 సం.ల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.
చిరునామా: తేదీ :- 30-06-2026
సమయం :- ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 4గం.ల వరకు ఇంటర్వ్యూలు జరుగును. స్థలం :- కృష్ణవేణి జూనియర్ కళాశాల, ఆర్.టి.సి బస్టాండ్ ఎదురు,మాచర్ల, పల్నాడు జిల్లా.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:
కిరణ్: 7842747682, శ్రీకాంత్: 9492158153
ఔత్సాహిక యువతీ, యువకులు ముందుగా https://naipunyam.ap.gov.in/ అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.
గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ, యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందురిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని గమనించగలరు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా కందారపు ప్రసాద్

## - ఇమిడియట్ ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ రాజి రెడ్డి హాజరు

**జన సముద్రం న్యూస్ కోహెడ జూన్ 30**
**:( కోహెడ ప్రసాదరావు)**

లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ నూతన అధ్యక్షుడిగా కందారపు ప్రసాద్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కోహెడ మండల కేంద్రంలోని డాక్టర్ ఇంద్రసేనారెడ్డి నివాస గృహంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ సభ్యుల సమావేశం జరిగింది. 2026- 27 లయన్టిక్ సంవత్సరం కు గాను నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఇమీడియట్ ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్, ఫాస్ట్ జిల్లా గవర్నర్ 320జి లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**

సుమారు 200 పైచిలుకు దేశాల్లో లయన్ మిత్రుల సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.
సేవా తత్పరత తో లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని దేశ విదేశాల్లో ప్రశంసలు పొందుతున్నాయని అన్నారు. సమాజంలో దేశ విదేశాల్లో లయన్ మిత్రులకు ప్రత్యేక గౌరవం, గుర్తింపు లభిస్తుందని అన్నారు. లయన్ మిత్రులు సమాజసేవలో ముందుండాలని సూచించారు. కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320జి ఆధ్వర్యంలో జిల్లాలో ఉచిత కంటి ఆపరేషన్లు, పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈసీజీ, ఎమ్మారై వంటి ఖరీదైన పరీక్షలను సహితం తమ క్లబ్ ఆధ్వర్యంలో అతి తక్కువ ధరలకు పేద




ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఫాస్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ పుల్లూరి ప్రభాకర్ నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం గావించారు. అధ్యక్షులుగా లయన్ కందారపు ప్రసాద్, కార్యదర్శిగాలయన్ తూటి చంద్రారెడ్డి, కోశాధికారిగా లయన్ జాలిగాం రాజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. జూలై 1వ తేదీ నుండి వచ్చే సంవత్సరము జూన్ 30 వరకు జరిగే లయన్టిక్ కాలపరిమితికి ఈ క్లబ్ పని చేయాల్సి ఉంటుంది. రీజనల్ చైర్ పర్సన్ లయన్ రాళ్ల బండి శంకర ప్రసాద్ రెడ్డి, జోనల్ చైర్ పర్సన్ లయన్ శరత్ కృష్ణ, పాల్గొనగా ఇప్పటివరకు ఉన్న కార్యవర్గ అధ్యక్షులు లయన్ భీమ్ రెడ్డి రాజిరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించగా ఎంఎం, ప్రోగ్రాం చైర్ పర్సన్ డాక్టర్ కోహెడ ప్రసాద్ రావు, కో ప్రోగ్రామ్ చైర్పర్సన్ డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, జోనల్ చైర్పర్సన్ పొన్నాల లక్ష్మణ్, ఫాస్ట్ జోనల్ చైర్పర్సన్ దొమ్మాట జగన్ రెడ్డి, లయన్ సీనియర్ సభ్యుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, పేర్యాల సుధాకర్ రావు, డాక్టర్ బద్దం తిరుపతిరెడ్డి, గంగం సంతోష రెడ్డి, భీంరెడ్డి తిరుపతిరెడ్డి జనగామ మధుకర్ రావు, నూతన సభ్యులు రామంచ రామచంద్రారెడ్డి, తాడెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# రైలు కిందపడి వ్యక్తి మృతి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 30:**

భాకరాపేట - ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ల మధ్యన మంగళవారం ట్రైన్ నెంబర్ 12163 ముంబై నుంచి చెన్నై వెళ్లే రైలు కింద పడి సుమారు 50 సంవత్సరాల వయసు గల వ్యక్తి మరణించడం జరిగింది.
మరణించిన వ్యక్తి గుర్తుపట్టడానికి వీలులేనంతగా గాయపడం జరిగింది.
మృతి చెందిన వ్యక్తి లుంగీ ధరించి ఉన్నాడు.
కడప రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతి చెందిన వ్యక్తి యొక్క ఆచూకీ మరియు మరణ కారణాల గురించి విచారిస్తూ ఉన్నారు.
మృతి చెందిన వ్యక్తి ఆచూకీ తెలిసినవారు క్రింది నెంబర్లకు తెలుపవలసిందిగా విజ్ఞప్తి.
ఎస్సై-9247575624 ,రైటర్ -8500226717

# నేడు జిల్లాలో జరుగనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూన్ 30;**




పల్నాడు జిల్లా వ్యాప్తంగా నేడు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని పల్నాడు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే నేరుగా పింఛన్ల మొత్తాన్ని అందేలా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.
ఈ నెల జిల్లాలో మొత్తం 2,67,196 మంది పింఛన్దారులకు రూ. 118,31,95,000/- నిధులను పంపిణీ చేయనున్నామని వెల్లడించారు. భాగస్వామి మరణించిన 435 మందికి పింఛన్లను బదలాయించామని, వీరికి మొత్తం రూ. 1 కోటి 74 లక్షలు పంపిణీ చేయనున్నామన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ సజావుగా సాగాలి : నవులూరి శివారెడ్డి



నవులూరి శివారెడ్డి,
మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూన్ 30;**

నేడు మాచర్ల, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ఏపీ ప్రభుత్వం అందజేసే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అధికారులను కోరారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ఇవ్వాలని అన్నారు.

# ఎంఈఓ పదవీ విరమణ వేడుకలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.




పదవి విరమణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకా తిరుమల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంఈఓ మత్తె వెంకటేశ్వర రావు పదవీ విరమణ సందర్భంగా జరిగిన వీడ్కోలు సభలో గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..**

.ప్రభుత్వ సేవలో ఉన్నత విలువలతో పనిచేసి పదవీ విరమణ పొందుతున్న మత్తె వెంకటేశ్వర రావు సేవలు అభినందనీయమని అన్నారు.
తన సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. వారి పదవీ విరమణ తదుపరి జీవితం సుఖసంతోషాలతో, ఆరోగ్యకరంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మరియు ఇతర ప్రజా ప్రతినిధులు మత్తె వెంకటేశ్వర రావును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ జడ్పీటీసీ ఏపూరి దాలయ్య, మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరాస్వామి చౌదరి, జడ్పీటీసీ శ్యామ్యులు, ఎంపీడీవో ప్రకాష్, కాకినాడ ఈఈ సీతయ్య, డీఈ వెంకట లక్ష్మీ, వివిధ సొసైటీల చైర్మన్లు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారి హుండీ ఆదాయం రూ. 85 లక్షలు

**- భక్తుల కానుకలతో నిండిన భద్రకాళీ అమ్మవారి హుండీ**
**- 200 మంది సభ్యుల సమక్షంలో హుండీ లెక్కింపు**

**ఎల్కతుర్తి జూన్ 30(జనసముద్రం)**

వరంగల్ మహానగరంలోని చారిత్రక ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో మంగళవారం హుండీలు విప్పి లెక్కింపు నిర్వహించగా భారీ ఆదాయం నమోదైంది.హుండీల ద్వారా మొత్తం రూ. 85,03,997 (అక్షరాల ఎనభై ఐదు లక్షల మూడు వేల తొమ్మిది వందల తొంభై ఏడు రూపాయలు) ఆదాయం సమకూరింది. సేకరించిన నగదును యూనియన్ బ్యాంక్ కెఎంసీ బ్రాంచ్లో జమ చేశారు.హుండీ లెక్కింపులో విదేశీ కరెన్సీ కూడా లభించింది. అందులో 200 యూఎస్ డాలర్లు, 260 కెనడా డాలర్లు, 30 యూఏఈ దిరమ్స్, 30 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ పౌండ్స్, 300 సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్ కరెన్సీ, 2 సింగపూర్ డాలర్లు ఉన్నాయి. హుండీలో వచ్చిన మిశ్రమ బంగారం, వెండి తిరిగి హుండీలోనే వేయబడినట్లు అధికారులు తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఉపకమిషనర్ కార్యాలయ





పర్యవేక్షకులు ఈ. గౌరీశంకర్, దేవాలయ ఈఓ & ఏసీ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, జి. కృష్ణారెడ్డి, జి. నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది సభ్యులతో పాటు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram